ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ మంగళవారం । 16 సెప్టెంబర్ 2025 । ■ 14 పేజీలు


7

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయండి


14

# వందే భారత్ ఓ చరిత్ర

- రైల్వేల అభివృద్ధికి రూ. 80వేల కోట్లు
- పదేళ్లలో తెలంగాణకు రూ. 42వేల కోట్లు ఇచ్చాం
- కేసీఆర్ వైఖరితో పదేళ్లపాటు విద్యార్థుల తిప్పలు..
- ఆరోగ్యశ్రీ బకాయిలతో పేదలకు వైద్యం అందడం లేదు
- మోదీ నాయకత్వంలో 2026 నాటికి దేశంలో మావోయిస్టులను పూర్తిగా నిర్మిలిస్తాం
- మంచిర్యాలలో మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణతో కలిసి వందే భారత్ రైలును ప్రారంభించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

■ ప్రభాత సమాచారం, మంచిర్యాల

తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.42 వేల కోట్లు ఖర్చు చేశామని, రాబోయే పదేళ్లలో రూ.80వేల కోట్లతో పనులు చేపట్టబోతున్నామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నాగ్‌పూర్-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు మంచిర్యాలలో హాల్టింగ్ ఇచ్చిన సందర్భంగా సోమవారం రైల్వే స్టేషన్‌కు వచ్చిన రైలును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ పాలనలో రైల్వే వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయన్నారు. మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలేక ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రూ. 3.5కోట్ల వ్యయంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని కారణంగా లక్షలాది మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని, కేసీఆర్‌కు, కాంగ్రెస్‌కు తేడా ఏముందన్నారు. మావోలను ఎన్‌కౌంటర్ చేయడంపైనా కేంద్ర మంత్రి తీవ్ర స్థాయిలో స్పందించారు. దేశాన్ని రక్షించే ఆర్మీ, చట్టాన్ని కాపాడే పోలీసుల చేతుల్లోనే తుపాకీ ఉండాలన్నారు.


2

## నియోజకవర్గ అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేకానంద
- యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి
- అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలి
- ఎంపీ, కలెక్టర్‌తో కలిసి అధికారులతో మంత్రి సమీక్ష..

చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్, అదనపు కలెక్టర్ చంద్రయ్యలతో కలిసి జిల్లా అధికారులు, చెన్నూరు నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ సాగులో భాగంగా యూరియా పంపిణీలో జాగ్రత్త వహించాలని, పట్టాదారు, కౌలుదారులను గుర్తించి ప్రణాళిక ప్రకారం యూరియా అందించాలన్నారు.



## మాకొద్దు నానో.. గోడు వినండి మొర్రో

- రైతులకు తప్పని కష్టాలు
- యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్న
- పలుచోట్ల రాస్తారోకోలు.. ధర్నాలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు
- పీఏసీఎస్ కేంద్రాల వద్ద అన్నదాతల పడిగాపులు
- తెల్లవారు 4గంటల నుంచే యూరియా కోసం క్యూ
- పోలీసు బందోబస్తు మధ్య యూరియా పంపిణీ

యూరియా కోసం రైతన్నలు ఆగ్రహంతో ఊగిపోయారు. సోమవారం పలుచోట్ల రాస్తారోకోలు.. ధర్నాలు నిర్వహించి సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వ్యవసాయ పనులన్నీ వదులుకొని పడిగాపులు కాస్తున్నా పట్టించుకునే నాథుడే లేడంటూ మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల కేంద్రంలోని కోటపల్లి-చెన్నూర్ ప్రధాన రహదారిపై కర్షకులు ధర్నా నిర్వహించారు. చుట్టు పక్క గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన రైతులు రెండు గంటలకు పైగా రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వం సరిపడా యూరియా అందించడంలో పూర్తిగా విఫమమైందని మండిపడ్డారు.

## వ్యర్థాలు తీయక.. దుర్వాసన వీడక

13

- కంపుకొడుతున్న కాలనీలు.. ప్రధాన రహదారులు
- నీరుగారుతున్న ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యం
- రహదారులను ముంచెత్తుతున్న చెత్తాచెదారం



## పని మనుషులుగా ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

తరగతి గదిలో కూర్చుని చదువుకోవాల్సిన విద్యార్థినిలు తమ ఆకలి కోసం వంట మాస్టర్లుగా మారారు. గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డెయిలీ వేజ్ వర్కర్లు జీతాలు పెంచాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో విద్యార్థినిలే వంటలు చేసుకుంటున్నారు. సోమవారం ఆసిఫాబాద్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలు కలిసి వారికి వచ్చి రాని వంట చేసుకోవడం కనిపించింది.

## వాగుదాటి.. వైద్యం అందించి



వివరాలు 3లో



# నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేకానంద
- ఎంపీ, కలెక్టర్‌తో కలిసి అధికారులతో సమీక్ష



**మంచిర్యాల, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల రాష్ట్ర సమావేశ మందిరంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి. సి. పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య లతో కలిసి జిల్లా అధికారులు, చెన్నూరు నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ సాగులో భాగంగా యూరియా పంపిణీ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని, పట్టాదారులు, కౌలుదారులను గుర్తించి ప్రణాళిక ప్రకారం యూరియా అందించాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైనంత యూరియా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, యూరియా పక్కదారి పట్టకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగి జరిగిన పంట నష్టం సంబంధిత రైతులకు పరిహారం అందించేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ భాగంగా చెన్నూరు నియోజకవర్గానికి 1 వేయి 179 యూనిట్ల వ్యవసాయ పనిముట్లు కేటాయించడం జరిగిందని, వీటి వినియోగం ద్వారా రైతులకు వ్యవసాయ సాగు సులభతరం అవుతుందని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని కలుపుతూ రహదారులు, అంతర్గత సి. సి. రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ శాఖ అనుమతులు పొందాలని, అనుమతుల విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా ఆరోగ్య, మున్సిపల్ శాఖల ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి నీటి సరఫరా చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గానికి మంజూరైన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్,



వైకుంఠదామాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పనులు పూర్తయ్యాయని, ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టాలని, ఆసుపత్రులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. చెన్నూర్, మందమర్రి, క్యాతనపల్లి మున్సి



పాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రైతులకు పనిముట్లను అందజేశారు. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఆరోగ్య మహిళ- శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత, వైద్యాధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. సామాజిక, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవా ఖానాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో వైద్య నిపుణుల ద్వారా శిబిరాలలో పరీక్షలు నిర్వహించి, మందులను అందించడం జరుగుతుందన్నారు. 13 రోజుల పాటు 91 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.



## ప్రజావాణిలో వచ్చే భూ సమస్యలకు పరిష్కారం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రజావాణిలో సోమవారం విప్లవాత్మక కార్యక్రమాన్ని చేపట్టారు. మండల స్థాయి భూ సమస్యల పరిష్కారానికి తనవద్దకు వచ్చిన అర్జీదారుల విజ్ఞప్తులను నేరుగా తహసీల్దార్ల దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అందుబాటులో ఉండాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ శ్యామల, డీఆర్డీవో రవీందర్, మున్సిపల్ కమీషనర్ రాజు, డిపివో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణికి 105 అర్జీలు...

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా 105 దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన వివిధ సమస్యలపై దరఖా స్తుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, అధికారులు పాల్గొన్నారు.



# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి







**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్**

**నిర్మల్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002పై రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, నకిలీ ఓట్ల తొలగింపునకు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో చివరగా 2002లో ఎస్ఐఆర్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్ఐఆర్ నిర్వహణపై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ, పర్యవేక్షకులు తగినంత మంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, ఎస్ఐఆర్ నిర్వహణపై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి అవగాహన కలిగేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ నిర్వహణకు ముందుగానే ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ వివరాలను 2025 ఎస్ఎస్ఆర్ డేటా తో సరిపోల్చాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను పరిష్కరించాలి

- అర్జీల పట్ల నిర్లక్ష్యం వద్దు
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి వెంటనే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి అనంతరం అధికారులతో మాట్లాడిన కలెక్టర్, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వస్త్ నారి స్వశక్తి పరివార్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మహిళలకు రక్తహీనత, బిపి, థైరాయిడ్, టిబి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నిపుణ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యమని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరగనున్న పోషణ్ మా కార్యక్రమాన్ని పకడ్బందీగా



అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రత్యేక పోషకాహార కార్యక్రమాలు నిర్వహించి ఎనీమియా ముక్త నిర్మల్ సాధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ వందశాతం హాజరు కావాలన్నదే తమ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన మహిళా రైతులు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
యూరియా ఇస్తలేరని సోమవారం రెబ్బెన మండలంలో మహిళా రైతులు రోడ్డెక్కి ధర్నా చేపట్టారు. వ్యవసాయ సహకార సంఘంలో యూరియా సక్రమంగా పంపిణీ చేయడం లేదంటూ ఆగ్రహానికి లోనైన మహిళా రైతులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరికీ యూరియా ఇచ్చేంతవరకు ఎట్టి పరిస్థితుల్లోనూ ధర్నా విరమించేది లేదంటూ రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు కలుగజేసుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినకుండా ధర్నా కొనసాగించారు. ఏవో వచ్చి అందరికీ యూరియా అందిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.





## ప్రజావాణి దరఖాస్తులను
# త్వరగా పరిష్కరించాలి

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్



**మంచిర్యాల, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజ్యసభ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం తీగల్ పహాడ్ కాలనీవాసులు తమ ప్రాంతంలో దాదాపు 200 పైన ఇండ్లకు సంబంధించి రాకపోకలు జరిగే చెరువు కట్ట రోడ్డును కొందరు ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకొని, రోడ్డును పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కాలనీవాసులు తమ కాలనీకి నల్లా నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ కొత్తూరు పల్లె గ్రామానికి చెందిన కురిసెంగ శ్రీనివాస్ తన దరఖాస్తులో మండలంలోని దేవుని గూడా గ్రామపంచాయతీ నుండి కొందరు తప్పుడు డిపెండెంట్ సర్టిఫికెట్లు పొందారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి అట్టి ధృవపత్రాలను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన సోయం మధుమిత తాను ఇంటర్ పూర్తి చేసి డ్రాయింగ్ టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్నానని, లక్షెట్టిపేట గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామం బెస్తవాడకు చెందిన బోరే వెంకటేష్ తమ ప్రాంతంలో ఇళ్లలోకి మురుగునీరు చేరడంతో ఇబ్బందులు పడుతున్నామని, మురుగు కాలువలపై అక్రమ కట్టడాలు తగు చర్యలు తీసు కోవాలని దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.



## కమ్యూనిటీ భవనాల
# అభివృద్ధికి చర్యలు

### మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని సున్నం బట్టి వాడలో గల కమ్యూనిటీ హాల్ పని విస్తరణ, నిర్మాణ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పంచాయతీరాజ్ ఈ.ఈ.రామ్ మోహన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం కమ్యూనిటీ హాల్ పని విస్తరణ, నిర్మాణం (2వఅంతస్తు) చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందు కొరకు ఎం.పి. లాడ్స్ 2024-25 నిధుల క్రింద 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ అంతస్తు నిర్మాణ పనులను పూర్తి చేసి జనవరి 1వ తేదీ నాటికి అందిస్తామని తెలిపారు.

# ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ల ఆవిష్కరణ



**జన్నారం, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** జన్నారం మండల కేంద్రంలో ఫోటో, వీడియో గ్రాఫర్ ఆధ్వర్యంలో ఈ నెల 19,20,21వ తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించే తెలంగాణ ఫొటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్‌ను మండల అధ్యక్షులు దుమల్ల ప్రశాంత్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో ఫోటోగ్రఫీ ఒక సృజనాత్మక పూర్తిగా మారిందని, ఇటువంటి ఎక్స్ పోలకు కొత్త పరికరాలు, కెమెరాలు, లెన్స్, డ్రోన్స్, ప్రింటింగ్ పరికరాలు, లైటింగ్ సిస్టమ్,ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్వేర్, స్టూడియో మోడల్స్ ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల ఫొటోగ్రాఫర్స్ ఈ ఎక్స్ పోలో పాల్గొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి ఉపారపు శేఖర్, ఉపాధ్యక్షులు గుగ్లవత్ వసంత్, పోతూ వేణుగోపాల్, భీమేష్, రవి, శ్రీనివాస్, శేఖర్, సాయి, మహేష్, స్వామి, పవన్, వినోద్, మారుతి, ఫొటో గ్రాఫర్‌లు పాల్గొన్నారు.

# వంటలు చేస్తూ.. పని మనుషులుగా మారిన విద్యార్థులు..!

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**



తరగతి గదిలో కూర్చుని చదువుకోవాల్సిన విద్యార్థినిలు తమ ఆకలి కోసం వంట మాస్టర్లుగా మారారు. జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డెయిలీ వేజ్ వర్కర్ల టైం స్కేల్ చేయాలని, జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న నేపథ్యంలో విద్యార్థినిలే వంటలు చేసుకుంటున్నారు. సోమవారం ఆసిఫాబాద్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పలు విద్యార్థినిలు కలిసి వంట చేస్తూ కనిపించింది. ఇంట్లో అమ్మలా తమకు వంటలు చేసి పెడుతుందన్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోవడం పట్ల విద్యార్థినిలు అధికారుల పని తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు పట్టించుకోకపోవడంతో వల్లే తమకీ దుస్థితి దాపురించిందని పలువురు విద్యార్థినిలు వాపోయారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు



**జన్నారం, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని తహసిల్ చౌరస్తాలో సోమవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్థూపానికి పూలు చల్లి నివాళులర్పించారు. సందర్భంగా సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకే రవి మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగినదన్నారు. ఆ పోరాటంలో స్త్రీలు పురుషులు సమానంగా పోరాటం చేశారని, కుల మతాలకతీతంగా అనిచివేతకు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి అప్పటి భూస్వాముల, జాగీర్దార్ల భూములు తీసుకొని 10 లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ప్రజలకు పంచడం జరిగిందని వివరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఎటువంటి సంబంధం లేని బిజెపి,ఆర్ ఎస్ ఎస్ చరిత్రను వక్రీకరిస్తూ హిందూ ముస్లింల వివాదంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పోరాటాలపై తప్పుడు వక్రీకరణలు చేస్తే ప్రజలు తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అశోక్, లింగన్న, బుచ్చయ్య, జయ, లక్ష్మణ్, రాజన్న, అబ్దుల్లా, యశోద, రాజన్న, సువర్ణ, చంద్రయ్య పాల్గొన్నారు.



## పొన్కల్‌లో యూరియా
# కోసం తోపులాట

### పోలీసు పహారా మధ్య యూరియా పంపిణీ

**పొన్కల్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలం పొన్కల్ ప్రాథమిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో యూరియా బస్తాలు రాగానే రైతులు ఒక్కసారిగా గుమిగూడారు. దీంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. రైతులను క్యూలైన్‌లో నిలబెట్టి ఏఓ సంగీత సహకారంతో టోకెన్లు అందజేశారు. మొత్తం 798 బస్తాలు వచ్చాయని, రైతులు తొందరపడకుండా తమ వంతు కోసం వేచి ఉండాలని ఏఓ సూచించారు. మండలంలోని దేవుని గూడా రైతు వేదికలో 266, కలమడుగు గ్రామంలో ఉన్న రైతు వేదికలో 266 యూరియా బస్తాలు వచ్చాయన్నారు కావలసిన రైతులు ఆయా గ్రామాల్లో తీసుకోవాలని ఏవో సంగీత సూచించారు.

## తీరని యూరియా కష్టాలు..

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రైతులకు యూరియా కష్టాలు తీరడం లేదు. తిండి నిద్రలను మాని రైతులు వేకువజామున నుంచే వ్యవసాయ కేంద్రాల వద్దకు వచ్చి క్యూ కడుతున్నారు. సోమవారం కాగజ్‌నగర్ వ్యవసాయ కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు వేకువజామున 5 గంటలకే వచ్చి క్యూ కట్టారు. ఇక అలాగే రెబ్బెన ప్రాథమిక సహకార సొసైటీ యూరియా వచ్చి తెలియడంతో వివిధ గ్రామాల నుంచి రైతులు భారీగా తరలివచ్చి.. ఉదయం 7 గంటలకే కార్యాలయం ఎదుట తమ పట్టా పాస్ జిరాక్స్ పత్రాలు పెట్టి క్యూ కట్టారు. ఒక రెండు బస్తాలైన దొరుకుతాయని ఆశతో వేచి ఉంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు యూరియా సరఫరాపెంచి.. యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.






## సీఈఐఆర్ ద్వారా 15 లక్షల విలువ గల
# సెల్ ఫోన్‌లను బాధితులకు అందించిన ఎస్పీ

■ ఫోన్ పోతే సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయండి
■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)
ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని సందర్భంలో మనకు అత్యంత విలువైనది. తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్ మొబైల్ ఫోన్‌లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి. సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుంది. తిరిగి వాటిని సంపాదించాలంటే, ఈ సందర్భంలో బాధితులు వెంటనే https:// www. ceir.gov.in అనే వెబ్‌సైట్‌లో లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. జిల్లాలో ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. వీరు గత నెల రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడిన 108 మొబైల్ ఫోన్ లను తిరిగిరాబట్టినట్లు తెలిపారు. సోమవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 108 మొబైల్ ఫోన్లు (దాదాపు 15 లక్షల విలువ చేసే) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేశారు. జిల్లాలో ఇప్పటివరకు 1050 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

**ఫోన్‌లు కొనేముందు జాగ్రత్త...**

బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఫిర్యాదుకు ఎలాంటి మీసేవ సెంటర్లలో చలాన్లు కట్టవలసిన అవసరం లేదని తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు రిపేరింగ్ దుకాణాల యజమానులు మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఉత్తర భారతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబటడం జరిగిందని తెలి పారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్, ప్రత్యే క బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్ పాల్గొన్నారు.




## యోగా పోటీలలో
# రాష్ట్రస్థాయిలో స్వర్ణం

**జాతీయ స్థాయికి ఎంపికైన వినోద్**

జన్నారం, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)
జన్నారం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ సీనియర్ జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం నల్గొండలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీలలో అతను బంగారు పతకం సాధించాడు. ఈ విజయంతో అతను వచ్చే నెలలో కర్ణాటక రాష్ట్రం, మైసూరులో 9 నుంచి 12వ తేదీల వరకు జరిగే జాతీయస్థాయి యోగా పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొననున్నారు. దుర్గం వినోద్ ఆ బంగారు పతకాన్ని తెలంగాణ యోగ అసోసియేషన్ ఇంచార్జ్ సిద్ధారెడ్డి యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ జాల మనోహార్, చేతుల మీదుగా అందుకున్నారు. సీనియర్ జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైన వినోద్‌ను మండలంలోని ప్రముఖులు ప్రజాప్రతినిధులు అభినందించారు.

## 17న మినీ జాబ్ మేళా : జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ

మంచిర్యాల, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)
జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఈ నెల 17వ తేదీన ఉదయం 10.30 గంటలకు జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని టాస్క్ శిక్షణ కేంద్రంలో మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తూట్ గ్రూప్ - మంచిర్యాల సంస్థలో మంచిర్యాల జిల్లాలో పని చేసేందుకు 10 బిజినెస్ డెవలప్మెంట్ ఎక్జ్యూటివ్ పోస్టుల భర్తీ కొరకు ఏదేని డిగ్రీ అర్హత కలిగి, 18- 25 సంవత్సరాల మధ్య వయసు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. బిగ్ సి సంస్థలో మంచిర్యాల, గోదావరిఖని, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ ప్రాంతాలలో పని చేసేందుకు 10 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, 10 అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్, 13 స్టోర్ మేనేజర్, 5 క్యాషియర్ పోస్టుల భర్తీకి ఎస్. ఎస్. సి./ ఇంటర్/ డిగ్రీ/ ఎం. బి. ఎ. (ఫైనాన్స్) అర్హత కలిగి, 18- 30 మధ్య వయసు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు 8978707913, 9581041888, 7702284181, 9110368501 నెంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలి

జన్నారం, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)
మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సిఐటియు మండల కన్వీనర్ అంబటి లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి మండల ఎంఈఓ విజయ్ కుమార్‌కు వినతి పత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనం పథకం బిల్లుల నిర్వహణను యుకుబేర్ నుండి మినహాయించాలన్నారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన గ్యాస్ను ప్రతి పాఠశాలకు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రూ. 10,000/-ల వేతనం పెంచి అమలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటీకరణ ఆపాలన్నారు. నగదు బదిలీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. కార్మికులుగానే కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.






# బాధితులకు సత్వర న్యాయం

**కుమ్రంభీం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)
జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లతో ఫోన్‌లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ప్రజాసమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తు న్నానని ఎస్పి తెలిపారు.

# గిరిజన గ్రామాల్లో రోడ్లు వేయాలి

వాంకిడి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)
వాంకిడి మండలంలోని ఎనోలి, కొలంగుడా గిరిజన గ్రామాలకు రోడ్డు మంజూరు అయినప్పటికీ అధికారుల అలసత్వం వలన నేటికి పూర్తి కాలేదని సిపిఎం పార్టీ కౌన్సిల్ సభ్యుడు దుర్గం దినకర్ ఆరోపించారు.సోమవారం గిరిజనులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు బాగు చేసి రాకపోకలు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీటి సమస్య గంటలో పరిష్కారం కావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.



# ఓటరు జాబితాను సరి చూడాలి

■ డేటా వివరాలను గోప్యంగా ఉంచాలి
■ కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్సులో
రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

మంచిర్యాల, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)
రాష్ట్రంలో 2002, 2025 సంవత్సరాల ఓటరు జాబితాలను సరి పోల్చాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, ఇతర అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002, 2025 సంవత్సరాల ఓటరు జాబితాల సరి పోల్చడంలో రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని పరిశీలించాలని తెలిపారు. ఆయా జాబితాలలో ఉన్న ఓటర్ల వివరాలను సరి చూడాలని, నూతనంగా నియమించబడిన బూత్ స్థాయి అధికారులకు తగు శిక్షణ అందించాలని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలోని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు పోలింగ్ కేంద్రాల పరిధిని కేటాయించాలని, ప్రతి సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తన పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సూపర్ వైజర్లకు కేటాయించాలని






తెలిపారు. వారాంతంలోగా కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్, ఎలక్టర్ డాటా మ్యాపింగ్ ప్రక్రియలు పూర్తి చేయాలని, వివరాలను గోప్యంగా ఉంచాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నారని, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాల మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిండా ముంచుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



## మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**

రైతులకు యూరియా ఇయ్యకుండా నిండా ముంచుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మారాలి అని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతాంగానికి మద్దతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ధర్నా నిర్వహించి, ఎమ్మార్వో దిలీప్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రైతులు యూరియా అందక ఇబ్బందులు పడుతుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెట్టినట్టు వ్యవహరించడం సిగ్గుచేటు అని హెద్దేవా చేశారు. రైతులపై నిర్లక్ష్య వైఖరిని వీడి రైతులకు యూరియా అందించాలన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. రాబోయే ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు, ప్రజలు సరైన బుద్ధి చెప్తారని తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందించకపోతే బీఆర్ఎస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ యూరియా కోసం ఇబ్బంది పడ్డది లేదన్నారు. గంట పాటు రాస్తారోకో నిర్వహించడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. సీఐ రమణామూర్తి, ఎస్ఐ సురేశ్ అక్కడికి చేరుకొని ఆందోళన విరమింపజేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ తీసి తహసీల్దార్ దిలీప్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చుంచు చిన్నన్న, డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



## సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజాభివృద్ధికి ఉపయోగించాలి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**

సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ అభివృద్ధి కోసం ఉపయోగించాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ సూచించారు. సోమవారం బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. నిరంతర శ్రమ, క్రమశిక్షణ, సమయపాలన ఉంటే విద్యార్థులు తప్పకుండా సాధిస్తారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.దేవేందర్ మాట్లాడుతూ... గ్రాడ్యుయేషన్ డే ప్రతి విద్యార్థికి ఎంతో ప్రేరణ ఇస్తుందన్నారు. అనంతరం మైనింగ్, ఎలక్ట్రికల్, ఇన్స్టుమెంటేషన్ ఎలక్ట్రానిక్స్ రంగాల హెచ్ఓడిలు విద్యార్థులతో పలు విషయాలను పంచు కున్నారు. అనంతరం టాపర్లకు బంగారు పతకాలతో పాటు ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఓడి లతోపాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 17న విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

**మంచిర్యాల, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఈ నెల 17వ తేదీ ఉదయం 10.30 గంటలకు లార్డ్ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# బీసీ బాలికల వసతి గృహాన్ని ప్రారంభించాలి



**మందమర్రి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**

బాలికల ఉన్నత విద్యను దృష్టిలో పెట్టుకొని బీసీ బాలికల వసతి గృహాన్ని అన్ని మండలల్లో వెంటనే ఏర్పాటు చేసి విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆకారం రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాలు కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహం గత రెండు సంవత్సరాల క్రితం అనివార్య కారణాల వలన మూసివేశారన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో దూర ప్రాంతాల నుండి వచ్చి చదువు తున్న విద్యార్థినులు హాస్టల్ సౌకర్యం సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అంతేకాకుండా అనేక మంది నిరుపేద విద్యార్థినులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వసతి గృహం ఏర్పాటు చేసి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సట్ల సంతోష్, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు శశిధర్‌లు పాల్గొన్నారు.

# ఆదివాసీ నాయకులను విమర్శిస్తే సహించేది లేదు



**నార్నూర్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ నాయకులను విమర్శిస్తే సహించేది లేదని రాజ్ గోండు సేవా సమితి నార్నూరు మండల అధ్యక్షుడు ఆత్రం పరమేశ్వర్ హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని కుమ్రం భీం భవన్‌లో రాజ్ గోండు సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కుమ్రం భీం విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడారు. లంబాడీలు కర్ణాటక, మహారాష్ట్ర ఇతర ప్రాంతాలలో బీసీలుగా ఉన్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చి ఎస్టీలుగా చలామణి అవుతూ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అవుతున్నారన్నారు. దీంతో స్థానికంగా ఉండే ఆదివాసులకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాథోడ్ చారులత వలస వచ్చి ఉట్నూర్ లో జడ్పిటిసిగా పని చేసిందన్నారు. చారులత ఆదివాసి నాయకులను విమర్శలు చేస్తే సహించబోమని హెచ్చరిస్తున్నామన్నారు. ఆదివాసుల జోలికి వస్తే తమ గ్రామాలలో కూడా తిరగనివ్వమని స్పష్టం చేశారు. ఇక స్థానిక ఎన్నికల్లో లంబాడీలకు ఆదివాసులు ఓట్లు వేయరని, ఇతర పార్టీలు సీట్లు ఇవ్వకూడదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనక హన్మంతరావు, భీం రావ్, తుడుం దెబ్బ మండల కార్యదర్శి మెస్రం మోతిరామ్, అర్కా గోవింద్, కోట్నాక్ దేవిదాస్, మెస్రం జంగు, మడవి ప్రతాప్, సూర్యారావు తదితరులున్నారు.



## తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

### సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**

మున్సిపాలిటీలోని ఉత్కూర్ చౌరస్తాలో తెలంగాణ రైతన్న సాయుధ పోరాట వారోత్సవాలను సిపిఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి మేదరి దేవవరం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు మాట్లాడుతూ... సెప్టెంబర్ 11 నుండి 17 వరకు గ్రామస్థాయి నుండి పట్టణ, మండల కేంద్రాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తూ సాయుధ పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను సెమినార్లు సదస్సులు సమావేశాలు నిర్వహించి నేటి సమాజానికి తెలిసే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. సెప్టెంబర్ 17 ముగింపు సభ హైదరాబాద్, రావి నారాయణరెడ్డి ఆడిటోరియం లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ముగింపు సభకు పార్టీ ప్రజా సంఘాల శ్రేణులు జిల్లా వ్యాప్తంగా పాల్గొనాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, నిజాం నవాబులకు వ్యతిరేకంగా జమీందారు, జాగీర్దాలు, దేశముఖ్ భూస్వాములకు వ్యతిరేకంగా జరగాయన్నారు. ఈ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య మరణించడం, భువనగిరిలో ఆంధ్ర మహాసభ ద్వారా తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపు ఇచ్చి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్ లు గెరిల్లా దళాలను ఏర్పాటు చేసి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పంచినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ది అని కొనియాడారు. ఈ సాయుధ పోరాటంలో సుమారు 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలను వదిలారు. పోరాట ఉద్యమస్ఫూర్తిగానే హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో సెప్టెంబర్ 17న విలీనం చేసి నిజాం నవాబులను వెళ్లగొట్టిన ఘనత కమ్యూనిస్టు పార్టీకి దక్కిందని అన్నారు. కానీ ఈనాడు కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం హిందూ, ముస్లిం మధ్య జరిగినటువంటి పోరాటమని వక్రీకరిస్తూ చెప్పడం జరుగుతుందన్నారు. స్వాతంత్రం కొరకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం కొరకు ఏనాడు బిజెపీ, ఆర్ఎస్ఎస్ గాని పోరాటంలో పాల్గొనలేదన్నారు. ఆనాడు హైదరాబాద్ సంస్థానంతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక ఉండేది ఈనాడు ఆ రాష్ట్రాలు తెలంగాణ సాయుధ పోరాట విలీన దినోత్సవాన్ని ప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మేదరి దేవవరం, ఏఐటియుసి మండల కార్యదర్శి రమణారెడ్డి, రవికిరణ్, దుర్గం దేవ దాస్,తిప్పని సత్తయ్య పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూప కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ మునిమంద స్వరూప- రమేష్ కుటుంబాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు. ఇటీవల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మునిమంద స్వరూప తండ్రి మాదరబోయిన రాజం ఇటీవల అనారోగ్యం తో మృతిచెందారు.దీంతో సోమవారం మధ్యాహ్నం ఎంపీ వంశీ కృష్ణ బెల్లంపల్లి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మునిమంద రమేష్ నివాసానికి చేరుకుని స్వరూప, కుటుంబీకులను పరామర్శించారు. రాజం మృతికి ఎంపీ ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# నేడు జిల్లా స్థాయి హిందీ దినోత్సవ వేడుకలు



## హిందీ భాష సేవా సమితి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే

ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం) రాష్ట్ర భాష హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు జిల్లా పరిషత్ సమావేశ మందిరం ఆదిలాబాద్ లో జరిగే హిందీ పర్వ్- 2025 కార్యక్రమంలో హిందీ భాష ప్రేమికులు, హిందీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే పిలుపునిచ్చారు. సోమవారం ఆయన హిందీ భాష సేవాసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ ద్రోణాలేలతో కలిసి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకాశవాణి కేంద్ర డైరెక్టర్ రామేశ్వర్ లను వారి వారి కార్యాలయాల్లో కలిసి పోస్టర్లను విడుదల చేయించి కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. దానికి స్పందించిన రాజకీయ నేతలు, జిల్లా అధికారులు జాతీయ భాష భాష సేవ కై హిందీ భాష సేవా సమితి సభ్యులు కంకణ బద్ధులై గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని జాతీయ భాష హిందీ సేవ చేయడం అందరి కర్తవ్యమని, తప్పకుండా కార్యక్రమానికి హాజరవుతారని తెలిపినట్లు అన్నారు. కాగా ఉదయం 10:30 గంటల నుండి విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస, పాటల, నృత్య పోటీలు ఉంటాయని దాదాపు 50 పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులు హాజరవుతారని సుకుమార్ పేట్కులే తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరయ్యే హిందీ ఉపాధ్యాయులందరికీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటీడీఏ పీఓ ఆదిలాబాద్ విద్యాశాఖ అధికారిని శ్రీమతి కుశుబు గుప్తాలు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటిగంట మధ్యలో హిందీ భాష సేవా సమితి కార్యవర్గ కాల పరిమితి రెండు సంవత్సరాలు ముగిసినందున నూతన కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాంస్కృతిక, భాషా సాహితి కార్యక్రమాలు ఉంటాయని హిందీ సాహితీవేత్తలను, హిందీ ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పండరినాథ్ ఏ. చంద్రశేఖర్, అశోక్, కే. ప్రథమ్ కానిందే అశోక్, పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన పెన్షన్లు మంజూరు చేయాలి

బెల్లంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం) అసెంబ్లీ ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను పెంచాలని కోరుతూ సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి తహసిల్దార్ కృష్ణకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రామగిరి మహేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ. 4000 నుండి రూ. 6000/- పెంచుతామని, అలాగే వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ. 2000/- నుండి రూ.4000/- పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారన్నారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవీ చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదని ఆరోపించారు. ఇది ఘోరమైన మోసమని విమర్శించారు. కనుక ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లను పెంచాలని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మచ్చ రాజేష్, చంద్రశేఖర్, కుమ్మరి శ్రీనివాస్, నాతరి శివ, జాఫర్, ఎలిగేటి తిరుపతి, హనుమాన్ల మధు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు పాల్గొన్నారు.

### పింఛన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

## తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

మందమర్రి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం) రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల, ఒంటరి మహిళల పింఛన్లు వెంటనే పెంచాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, విహెచ్పీఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మేనిఫెస్టోలో దివ్యాంగుల ఫించన్ 4వేల నుండి 6వేలకు, వృద్ధాప్య, వితంతు, గీత, చేనేత కార్మికులు, ఒంటరి మహిళ ఫించన్లు 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 20 నెలలు పూర్తయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల డిప్యూటీ తహసీల్దార్ సంతోష్కు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం మాదిగ, వీహెచ్పీఎస్ పట్టణ అధ్యక్షులు రామ్ శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అసంపల్లి శివకుమార్ మాదిగ, పట్టణ అధ్యక్షులు చిలుముల రాజ్ కుమార్, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షులు రాచర్ల నరేష్, మండల ఉపాధ్యక్షులు ఆసంపల్లి అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి తైదల జంపన్న, మండల కార్యదర్శి అఖిల్, సీనియర్ నాయకులు అయిందాల సది, రత్నం మొగిలి, వేల్పుల రాజారాం పాల్గొన్నారు.





## మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

నిర్మల్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం) ప్రభుత్వ పాఠశాలలో కేజీబీవీ గురుకులాల్లో విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం భోజనం పెట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న అన్నారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని జామ్ ఎన్టెపి పాఠశాల సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కేజీబీవీ పాఠశాలలు పరిశీలించారు. అనంతరం ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాలను పరిశీలించి భోజనంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సత్యనారాయణ

మందమర్రి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం) విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన పెద్దపల్లి సత్యనారాయణను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర సంఘంలో ప్రాతినిధ్యం కల్పించడం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. విశ్వ బ్రాహ్మణుల హక్కుల కొరకు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరంతరం పోరాడుతూ, నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్ మోహన్, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




సోన్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం) సైబర్ నేరాల నియంత్రణపై సోన్ మండలంలోని పాతపట్ల ఉన్నత పాఠశాలలో సోన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఎ.ఎస్ఐ థాయిర్ ఖాన్ సైబర్ పోలీస్ రాజు ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నేరాలకు మోసపోయినప్పుడు వెంటనే సైబర్ కాల్ సెంటర్కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 18 నుంచే సిర్పూర్ కాగజ్‌నగర్‌లో వందేభారత్ స్టాప్

## రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం) ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్-నాగపూర్-సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాప్ కల్పించింది. ఈ నెల 18వ తేదీ నుండి (సికింద్రాబాద్-నాగపూర్ వందేభారత్), అలాగే 19వ తేదీ నుండి (నాగపూర్-సికింద్రాబాద్ వందేభారత్) రైళ్లకు ఈ స్టాప్ అమల్లోకి రానుంది. రైలు నంబర్ 20102 (సికింద్రాబాద్-నాగపూర్ వందేభారత్) సిర్పూర్ కాగజ్‌నగర్‌కు సాయంత్రం 4.14కు చేరుకుని, 4.15కి బయల్దేరుతుంది.



రైలు నంబర్ 20101 (నాగపూర్-సికింద్రాబాద్ వందే భారత్) సిర్పూర్ కాగజ్‌నగర్‌కు ఉదయం 8.09కు చేరుకుని, 8.10కి బయల్దేరుతుంది. ఈ నిర్ణయం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు ద.మ.రైల్వే సీపీఆర్ఓ ఏ శ్రీధర్ వెల్లడించారు. కాగా.. ఈ నెల 15న (సోమవారం) నుంచి మంచిర్యాల స్టేషన్‌లో ఈ రైలు ఆగుతుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ జెండా ఊపి మంచిర్యాల నుంచి ఈ రైలును ప్రారంభించారు. నాగపూర్ నుంచి బయలుదేరే ఈ రైలు మార్గమధ్యలో సేవాగ్రామ్, చంద్రాపూర్, బల్లార్షా, రామగుండం, కాజీపేట, స్టేషన్లలో ఆగి సికింద్రాబాద్ చేరుకునేది. సోమవారం నుంచి మంచిర్యాల, ఈ నెల 18వ తేదీ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్‌లోనూ ఆగనుంది. ఫలితంగా తెలంగాణలోని ప్రయాణికులకు ఈ రైలు సేవలు మరింతగా ఉపయోగపడనున్నాయి.

## 17న ఆయుర్వేద వైద్య శిబిరం

మందమర్రి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం) మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్‌కు చెందిన వైద్యులు విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఈ నెల 17న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఈ వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సింగరేణి యాజమాన్యం కోరింది.

# లాభాల వాటా చెల్లించాలని సీఐటీయూ ధర్నా



**మందమర్రి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** సింగరేణి సంస్థ 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు లాభాల వాటా 35 శాతం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా జిఎం కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ నాగరాజు గోపాల్ మాట్లాడుతూ లాభాల ప్రకటనలో సింగరేణి యాజమాన్యం మొండివైఖరి విడనాడి వెంటనే వాస్తవ లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం జూన్ జూలై నెలల్లో చెల్లించాల్సిన లాభాల వాటాను ఆర్థిక సంవత్సరం ముగిసి 5 నెలలు గడిచినప్పటికీ నేటికి చెల్లించక పోవడం దుర్మార్గం అన్నారు. మరో 15 రోజుల్లో దసరా పండుగ ఉన్నందున వెంటనే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించి వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 35% తగ్గకుండా లాభాల వాటా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లాభాల వాటా చెల్లింపులో గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని, రెండు సంఘాల నిర్లక్ష్యంతోనే యాజమాన్యం లాభాలను ప్రకటించడం లేదని ఆయన మండిపడ్డారు. కార్మికులకు సొంతింటి కళ అమలు చేయాలని, పెర్క్స్‌పై ఐటి తిరిగి చెల్లించాలని, సెక్యూరిటీ విభాగంలోని ఖాళీలు భర్తీ చేయాలని, క్లరికల్ పరీక్షను నిర్వహించి యాక్టింగ్ ప్యానెల్ లిస్టు ప్రకారం సెప్టెంబర్ మార్చి నెల వరకు ప్రమోషన్లను ఇవ్వాలని, ట్రాన్స్ఫర్ సర్కిల్ సవరించాలని, సేఫ్టీ ట్రైపార్టీ సమావేశాలకు అన్ని యూనియన్ల ను ఆహ్వానించాలని కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా పీఎం ఎస్ శ్యామ్ సుందర్‌కు అందజేశారు.



## సైన్స్‌ఫేర్‌కు శిశుమందిర్ విద్యార్థులు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పట్టణంలో ఈ నెల 12, 13,14 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి విజ్ఞానమేలలో శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు సంస్కృతి బోధపరియోజన ప్రశ్నమంచ్ అంశంలో పాల్గొని దక్షిణ భారత విజ్ఞానమేళకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు కల్లూరి చరణ్ సాకేత్, హరిచరణ్ గుత్తి వెంకటరత్న ఈనెల 18, 19 ,20 తేదీలలో హైదరాబాదులో జరుగు పోటీలలో పాల్గొంటారని ప్రధానా చార్యులు గుండేటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. గెలుపొందిన విద్యార్థులనుప్రబంధకారిణి, ఆచార్యబృందం విద్యార్థులు అభినందించారు.


## కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** మాస్టర్ విక్టరీ షాటోకాన్ ఇండియా 29వ నేషనల్ ఓపెన్ కరాటే పోటీల్లో కోల్ బెల్ట్ ఏరియా రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. హైదరాబాద్‌లో జరిగిన కటాస్, కుమితే విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. అదేవిధంగా తస్విక ,అశ్విత్, సహస్ర, యశ్వంత్, ప్రహర్షిని, దీక్షిత, సమ్వేధ్య, సహస్ర, వందన, మనీష్లు పలు విభాగాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులను శ్రీనివాస్‌ను సీనియర్ గ్రాండ్ మాస్టర్లు, మాస్టర్లు సన్మానించారు.

## ఉపాధి హామీ కూలీ డబ్బులు చెల్లించాలని నిరసన

**కాసిపేట, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల పరిషత్ కార్యాలయం ముందు ఉపాధి హామీ కూలీ డబ్బులు చెల్లించాలని సోమవారం తాటిగూడ గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీ డబ్బులు అందించడం లేదని, మే, జూన్ నెలలో పని చేసినవి కూడా ఇంత వరకు చెల్లించలేదన్నారు. గ్రామస్తులందరికి ఉపాధి కూలీ డబ్బులు రాలేదని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈజీఎస్ ఏపీవో నవీన్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడావి వెంకటేశ్, మేంద్రపు రాజన్న, మడావి మధుకర్, శేఖర్, జంగు బాయి, ప్రమీలా తదితర గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్‌లో మహిళా కాంగ్రెస్ దినోత్సవం



**నిర్మల్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు అధ్యక్షతన నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ సెప్టెంబర్ 15 నాటికి 41 వ స్థాపిక దినోత్సవం సోమవారం జరుపుకు న్నారు. నిర్మల్ డిసిసి క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి నిర్మల్ టౌన్ ప్రెసిడెంట్ వాసవి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్మల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడు తున్న మహిళా కాంగ్రెస్కు నేటికీ 40 సంవత్సరాలు పూర్తయింది మహిళా శక్తి అనేది దేశానికే బలం రాబోవు రోజుల్లో మహిళా కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తామని లక్ష్మీ గారు అన్నారు ఆమె వెంట సోన్ మండల ప్రెసిడెంట్ రేఖాగౌడ్, సీనియర్ నాయకురాలు లక్ష్మి జ్యోతి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయండి

**దిలావర్‌పూర్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** అధికారులు పర్యవేక్షిస్తూ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం వేగవంతం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమా బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నిధులు త్వరగా వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి దశల వారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇస్తోందన్నారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను తొందరగా నిర్మించుకోవాలని సూచించారు. మంజూరైన ఇళ్లు బెస్‌మెట్ లెవల్‌కు చేరాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సూచించారు.





## బాధితులకు పోలీసు అండ

**నిర్మల్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లాలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా పోలీస్ శాఖ వారికి అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో పోలీసుల ప్రజావాణి నిర్వహించి బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని సత్వర పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని భరోసా కల్పించారు.


## ఆదివాసీల హక్కుల కోసం పాదయాత్ర



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** తెలంగాణలో ఆదివాసీల హక్కుల పరిరక్షణకు, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మాన్కపూర్ రాయి సెంటర్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లాలో మహా పాదయాత్ర జరిగింది. ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలని, వారికి అక్రమంగా ఎస్టీ హోదా కల్పించడం వల్ల ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాన్ని నిలువరించాలని ర్యాలీ ప్రధానంగా డిమాండ్ చేసింది. మాన్కపూర్ నుండి గుడిహత్నూర్ తహసీల్దార్ కార్యాలయం వరకు సాగిన ఈ పాదయాత్ర, ఆదివాసీ సమాజంలో నెలకొన్న అసంతృప్తిని, హక్కుల కోసం చేస్తున్న పోరాటాన్ని చెప్పారు.

## మంచిర్యాల జిల్లాలో ఆకాశంలో అద్భుత దృశ్యం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ప్రజలు సాయంత్రం 5:30 గంటల సమయంలో ఆకాశంలో అద్భుత దృశ్యాన్ని వీక్షించారు. కొద్ది నిమిషాల్లోనే ఆకాశం మొత్తం మబ్బులతో కప్పబడి, హఠాత్తుగా ఏర్పడిన వాతావరణ మార్పు ప్రజలలో ఆశ్చర్యాన్ని కలిగించింది.



## పింఛన్ల కోసం తహసీల్ కార్యాలయం ముట్టడి



**ముథోల్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ లో సోమవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి జి.మహేశ్వర్ డిమాండ్ చేశారు.ముథోల్ లోని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయంను ముట్టడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు వృద్ధులకు, వికలాంగులకు, బీడీ వర్కర్లకు, ఒంటరి మహిళలకు పెన్షన్ డబ్బులను పెంచి అందిస్తాం చెప్పిన ప్రభుత్వం నేటికీ అమలుపరచడం లేదని ప్రశ్నించారు. వెంటనే ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ శ్రీలతకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తుకారం, వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు, పెన్షన్ పోరాట హోక్కుల సమితి సభ్యులు ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



## రైతులకు మద్దతు బీఆర్ఎస్ నాయకులు

**కోటపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
కోటపల్లి మండల కేంద్రంలో సోమవారం రైతులు రోడ్డెక్కారు. తమకు ఇంత వరకు యూరియా రాలే దని, యూరియా అందించాలంటూ రోడ్డుపై బైఠాయించారు. కోటపల్లి–చెన్నూరు ప్రధాన రహదారిపై రైతు వేదిక ముందు రైతులు బైఠాయించి రెండు గంటల పాటు ధర్నాకు దిగారు. దీంతో ఎటు వాహనాలు అటే నిలిచిపోయాయి. రైతు వేదిక వద్ద ఎరువుల పంపిణీ ఉంటుందని తప్పుడు ప్రచారం జర గడంతో వివిధ గ్రామాల నుంచి వందలాది మంది రైతులు రైతు వేదిక వద్దకు చేరుకుని రాస్తారోకో చేపట్టారు. అయితే ఆందోళనకారులను శాంతింపచేందుకు వ్యవసాయ శాఖ ఏఈవో రాజ్‌కుమార్‌తో పాటు సిబ్బంది ప్రయత్నించినా రైతులు వినకుండా రోడ్డుపైనే బైఠాయించారు. ఎస్ఐ రాజేందర్ , ఏఈవో రాజ్‌కుమార్‌లు రైతులను సముదాయించి రోడ్డుపై నుంచి లేపి రైతు వేదిక వద్దకు తీసుకువెళ్లి మాట్లాడారు. మంజూరై వచ్చే యూరియా బస్తాల పంపిణీలో మొదటి ప్రాధాన్యత మీకే ఇస్తామంటూ టోకెన్లు అందించారు. దీంతో రైతులు శాంతించారు.

**చెన్నూరు:** రైతులకు సక్రమంగా యూరియా పంపిణీ చేయాలని కోరుతూ సోమవారం కిష్టంపేట గ్రామంలోని రైతు వేదిక వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. మండలంలోని నారాయణపూర్, కత్తెరసాల గ్రామాలకు రైతులకు పంపిణీ చేసేందుకు కిష్టంపేట గ్రామంలోని రైతు వేదిక వద్దకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో 444 యూరియా బస్తాలు వచ్చాయి. దీంతో రైతులు దాదాపు 800 మంది రైతు వేదిక చేరుకున్నారు. పంపిణీ ప్రారంభించకపోవడంతో రైతులు ధర్నాకు దిగారు. చెన్నూరు -మంచిర్యాల రహదారిపై రాస్తారోకో నిర్వ హించారు. విషయం తెలుసుకున్న చెన్నూరు సీఐ దేవేంద ర్‌రావు, ఎస్ఐ సుబ్బారావులు చేసుకుని రైతులకు నచ్చజెప్పారు. దీంతో పోలీసు పహారా మధ్య యూరియా బస్తాలను పంపిణీ చేశారు. చెన్నూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం చౌరస్తా వద్ద సోమవారం మహిళ రైతులు యూరియా పంపిణీ చేయాలని ధర్నా నిర్వహించారు. రోడ్డుపై ధర్నా చేయడంతో ఎటు వాహనాలు అటే నిలిచిపోయాయి. దీంతో కొద్ది సేపటి తర్వాత రైతులు వెళ్లిపోయారు. రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా అందించడంలో విఫలమైం దంటూ రైతులు మండిపడ్డారు. లక్షెట్టిపేట పట్టణంలో సోమవారం దండేపల్లి, లక్షెట్టిపేట రెండు మండలాల రైతులు పెద్ద సంఖ్యలో ఆందోళన చేపట్టారు. రైతులకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. సుమారు గంట పాటు రైతులు బీఆర్ఎస్ నాయకులు స్థానిక ఊత్కూర్ చౌరస్తాలోని రాష్ట్ర రహదారిపై బైఠాయించడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై మండిపడ్డారు. ఈసంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులు రోడ్డెక్కిన పరిస్థితులు లేవన్నారు. రైతు లకు యూరియా కూడా ఇవ్వలేకపోతున్న ప్రభుత్వం మన రేవంత్ ప్రభుత్వం అంటూ విమర్శించారు.



# సైన్స్ సెమినార్‌లో పాల్గొన్న విద్యార్థులు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత హిందీ పాఠశాలలో సోమవారం జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. 'క్వాంటం ఏజ్ బిగిన్స్ ఇట్స్ పొటెన్షియల్ అండ్ చాలెంజెస్' అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరాం మాట్లాడుతూ.. సైన్స్ పై ఆసక్తి పెంచేందుకు సెమినార్లు ఉపయోగపడతాయని, విద్యార్థులు సైన్స్ కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని కోరారు. లిటిల్ స్టార్ పాఠశాలకు చెందిన రసికేతన్ (ప్రథమ), లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన సాయి తేజస్వి (ద్వితీయ) న్యూ అరుణోదయ పాఠశాలకు చెందిన ఆర్వి అగ్రవాల్ (తృతీయ) స్థానంలో నిలిచారు. ప్రథమ విజేత రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని జిల్లా సైన్స్ అధికారి ఆరె భాస్కర్ తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా తిరుపతి, సంగీత వ్యవహరించారు.

# ముధోల్‌లో పోషన్ భీ, పఢై భీపై శిక్షణ



**ముథోల్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం ఐసిడిఎస్ సిడిపిఓ సరోజినీ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు పోషన్ బి, పడాయిబి అనే పథకంపై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ శిక్షణ మూడు రోజులపాటు కొనసాగుతాయని తెలిపారు. అంగన్వాడి టీచర్లకు కార్యక్రమం వివరాలను తెలియజేశారు. బాల్య సంరక్షణ, విద్యపై, అంగన్‌వాడీ వ్యవస్థపై శిక్షణ ఇచ్చారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బాల్య సంరక్షణ, విద్య, పోషకాహార సేవలను అందించడంలో నైపుణ్యాలను పెంపొందించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి సీడీపీఓ వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, సూపర్వైజర్లు ఉమా,అనిత, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం)మండల కార్యదర్శిగా లింగన్న ఎన్నిక




**జన్నారం, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
సిపిఐఎం మండల కార్యదర్శిగా కొండగుర్ల లింగన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సంకె రవి పాల్గొన్నారు. సీనియర్ నాయకులు కే బుచ్చయ్య కనికరం అశోక్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. సందర్భంగా నూతన కార్యదర్శి లింగన్న మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండలంలో అన్ని గ్రామాల్లో సిపిఐ ఎం పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. పార్టీ నాయకులు అంతా తమకు సహకరించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల తమ సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో మగ్గిడి జయ దాసండ్ల రాజన్న అంబటి లక్ష్మణ్ అబ్దుల్లా గుర్ల రాజన్న జయ యశోద సువర్ణ పాల్గొన్నారు.



# పాఠశాలకు ఆర్ఓ ప్లాంట్ విరాళం

**కుభీర్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.30 వేల విలువచేసే శుద్ధ జల ప్లాంటును ఏర్పాటుచేసి తన ఉదారతను చాటుకున్నాడు స్థానిక వ్యాపారి రెడ్డిశెట్టి ఆనంద్. తన పుట్టిన రోజును పాఠశాలలో విద్యార్థుల నడుమ జరుపుకోవాలన్న సంకల్పంతో సోమవారం ఆయన పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ బడులు బలోపేతం అవుతున్నాయని అన్నారు. విద్యార్థులకు శుద్ధ జలం అందించాలనే సదుద్దేశంతో దాత రెడ్డిశెట్టి ఆనంద్, రెడ్డిశెట్టి నాగేశ్వర్ లను ఉపాధ్యాయులు విద్యార్థులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# మేదరుల ఐక్యతతోనే హక్కుల సాధన

## మండల అధ్యక్షుడు నరసింహారావు

**జన్నారం, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
మేదరులు, (మహేంద్రలు) ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోగలరని మేదర సంఘం జన్నారం మండల అధ్యక్షుడు ఎమ్మార్ నరసింహారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మేదర సంఘ భవనంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచ వేదురు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 18న ఉదయం 8 గంటలకు ప్రతి మేదరి కులస్తుడు మండల కేంద్రంలోని మహేంద్ర సంఘ భవనానికి చేరుకుని, ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కోడి జుట్టు రాజన్న అశోక్, అంజన్న రాజన్న పాల్గొన్నారు.



# అర్జీదారుల ప్రతీ సమస్యకు పరిష్కారం చూపాలి

- బాధితుల సమస్యల పట్ల సంబంధిత అధికారులు
- బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- అర్జీలు స్వీకరించిన ఎస్పీ అఖిల్ మహాజన్
- సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
జిల్లా పోలీసులు ప్రజల రక్షణ భద్రతకై ఎల్లవేళలా ముందుంటారని ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీ గారికి తెలియజేసి పరిష్కరించాలని కోరుకున్నారు. ప్రజల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించే జిల్లా ఎస్పీ వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించాలని, బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 40 ఫిర్యాదుదారులు జిల్లా ఎస్పీకి నేరుగా సమస్యలను తెలియజేశారు. సమస్యలను తెలియజేయలేని వారు, సుదూర ప్రాంతాల వారు నేరుగా వాట్సాప్ ద్వారా 8712659973 నెంబర్ కు సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజల సమస్యలైన, అసాంఘిక కార్యకలాపాల సమాచారమైన నేరుగా జిల్లా ఎస్పీ గారికి వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చును. ఈ కార్యక్రమంలో కుటుంబ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నవారు, భూ అక్రమార్కులతో మోసపోయిన వారు, వివిధ పోలీస్ స్టేషన్ లలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంపై జిల్లా ఎస్పీకి ప్రజలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ పాల్గొన్నారు.



# మిరాయ్ సునామీ..

సూపర్ హీరో తేజ సజ్జ కార్తీక్ ఘట్టమనేని కాంబోలో ఈనెల 12న థియేటర్స్ లో విడుదలైన 'మిరాయ్' బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతోంది. సూపర్ హిట్ రెస్పాన్స్ తో కాసుల వర్షం కురిపిస్తోంది. రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 55.60 కోట్ల వసూళ్లు సాధించింది. మొదటి రోజు కంటే రెండవ వసూళ్ళలో గమనీయమైన పెరుగుదలను కనబరిచింది. ఇది సినిమా విజయాన్ని, సినిమాపై ప్రేక్షకులు ఉన్న ఆసక్తిని తెలియజేస్తోంది. మొదటి రోజు (శుక్రవారం) ప్రపంచవ్యాప్తంగా 27.2 కోట్లు వసూలు చేసిన ఈ చిత్రం.. రెండవ రోజు రూ. 28 కోట్లకు పైగా వసూళ్లు చేసింది. సక్నిల్క్ నివేదిక ప్రకారం.. కేవలం ఇండియాలో మొదటి రోజు రూ. 13 కోట్లు (నెట్) వసూలు చేసింది. ఇందులో తెలుగు వెర్షన్ నుంచి అత్యధిక వసూళ్లు రాబట్టింది. తెలుగులో రూ. 11 కోట్ల వసూలు చేయగా.. హిందీ వెర్షన్ రూ. 1.65 కోట్లు వసూలు చేసింది. అలాగే రెండవ రోజు దేశవ్యాప్తంగా రూ. 14.5 కోట్లు రాబట్టింది. ఇది మొదటి రోజు వసూలు చేసిన 11.5% ఎక్కువ. రెండవ రోజు తెలుగు వెర్షన్ వసూళ్ళలో స్థిరత్వం కనిపించగా.. హిందీ కలెక్షన్స్ లో పెరుగుదల కనిపించింది. మొదటి రోజు హిందీ వెర్షన్ నుంచి రూ. 1.65 కోట్లు వసూలు చేయగా, రెండో రోజు రూ. 2.8 కోట్లతో మొత్తం రూ. 4.45 కోట్లకు చేరుకుంది. ఇక మిళం, కన్నడ, మలయాళంలో ఈ సినిమాకు పెద్దగా ఆదరణ లభించడంలేదు! చాలా తక్కువ వసూళ్లు వస్తున్నాయి. ఆదివారం వసూళ్లతో ఈ వారాంతంలోనే మిరాయ్ అన్ని ప్రాంతాల్లోనూ బ్రేక్ఈవెన్ సాధించే అవకాశం ఉందని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. అశోకుడి కాలం నాటి తొమ్మిది అతీత శక్తులు కలిగిన గ్రంథాల కథా నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. అడ్వెంచర్, యాక్షన్, డివోషన్, ఎలివేషన్స్ అన్నీ కలగలిపి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది., ఉత్కంఠభరితమైన స్క్రీన్‌ప్లే, అద్భుతమైన విజువల్స్, గౌరీ హరి అదిరిపోయే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాకు ప్రాణం పోశాయి. కథలో కంటెంట్ తో పాటు టెక్నికల్ అంశాలు కూడా మెప్పించాయి. ఇందులో అతీత శక్తులు కలిగిన గ్రంథాల కాపాడే యోధుడిగా తేజ సజ్జ నటించగా.. వాటిని సొంతం చేసుకోవాలని ప్రయత్నించే దుష్టశక్తిగా మంచు మనోజ్ నటించారు.



# సోలో బ్యూటీ

స్టార్ హీరోలకు జోడీగా నటిస్తూ సోలోగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటడం ఆషామాషీ కాదు. హీరోయిన్ గా వచ్చిన గుర్తింపును ఉమెన్ సెంట్రిక్ చిత్రాలతో కొనసాగించడం అన్నది సక్సెస్ మీదనే ఆధారపడి ఉంటుంది. సోలో నాయికగా నటించే క్రమంలో ఎక్కడ తేడాలు జరిగినా? హీరోయిన్ అవకాశాలకే ఎసరొస్తుంది. వైఫల్యం అన్నది ఎలాంటి పరిస్థితులకైనా దారి తీస్తుంది. ఈ రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ ముందు కెళ్లడం అన్నది అందరికీ సాధ్యం కాదు. ఈ విషయంలో శ్రద్ధా కపూర్ మాత్రం పర్ఫెక్ట్ గా ప్లాన్ చేసుకుని ముందుకెళ్తోంది. ఓ వైపు కమర్షియల్ సక్సెస్ లు అందుకుంటూ మరోవైపు లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతోనూ బాక్సాఫీస్ ని షేక్ చేయడం ఆమె కే చెల్లింది. `స్త్రీ 2` తో 800 కోట్ల క్లబ్ లో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తదుపరి చిత్రాలు కూడా అంతే ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేసుకుంటోంది. జానపద ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన మహారాష్ట్ర నృత్యకళాకారిణి, గాయని విఠాబాయి బావుమంగ్ నారాయణ్ జీవితంలో నటిస్తుందనే ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రాన్ని `ఛావా` దర్శకుడు లక్ష్మణ్ ఉట్టేకర్ టేకప్ చేయడంతో మరింత ప్రతిష్టాత్మకంగా మారింది. తాజాగా ఈ పాత్ర కోసం శ్రద్ధా కపూర్ శిక్షణ కూడా మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. క్లాసికల్ డాన్సర్ పాత్ర కోసం అందుకు అవసరమైన శిక్షణ తీసుకుంటుందని తెలిసింది. ఓ ప్రముఖ క్లాసికల్ డాన్సర్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ ట్రైనింగ్ ఇప్పిస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర సంస్కృతిని జాతీయ స్థాయికి తీసు కెళ్లడానికి చిత్ర బృందం ప్రయత్నిస్తుంది. `ఛావా`తో గొప్ప దేశ భక్తిని చాటిన దర్శకుడిగా లక్ష్మణ్ పేరు ట్రెండింగ్ లో నిలిచిన సంగతి తెలిసిందే. ఆ వెంటనే ఇలాంటి కథాంశంతో ముందుకు రావడంతో మరోసారి లక్ష్మణ్ పేరు నెట్టింట హాట్ టాపిక్ అవుతున్నాడు. ప్రస్తుతం శ్రద్ధా కపూర్ ప్రాజెక్ట్ కు సంబంధించి వర్క్ షాప్ లకు హాజరవుతోంది. ప్రీ ప్రొడక్షన్ పనులన్నింటిని పూర్తి చేసి నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఈ సినిమా నిర్మాణ సంస్థ పేరు ఇంకా తెరపైకి రాలేదు. ఈ నెలాకరుకల్లా అన్ని వివరాలు అధికారికంగా బయటకు వస్తాయని సమాచారం.



# నిధి బ్యాడ్ లక్

ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ బ్యాడ్ లక్ కి కేరాఫ్ అడ్రస్ గా మారింది. గల్లా అశోక్ తో హీరో సినిమా చేసిన తర్వాత టాలీవుడ్ కి గ్యాప్ ఇచ్చింది అమ్మడు. ఐతే నాలుగేళ్లుగా సెట్స్ మీద ఉన్న హరి హర వీరమల్లు సినిమాతో సర్ ప్రైజ్ చేసింది నిధి అగర్వాల్. ఆ సినిమాలో పంచమి రోల్ లో నటించిన నిధి సినిమా రిలీజ్ ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొన్నది. ఐతే బ్యాడ్ లక్ ఏంటంటే ఆ సినిమా కోసం అంత ఎఫర్ట్ పెట్టిన నిధికి ఆశించిన స్థాయిలో ఫలితం రాలేదు. ప్రస్తుతం ప్రభాస్ తో రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది నిధి అగర్వాల్. ఆ సినిమాలో నిధితో పాటు మాళవిక మోహనన్ కూడా నటిస్తుంది. నిధి అగర్వాల్ కి అయితే రాజా సాబ్ రిజల్ట్ తన కెరీర్ ని డిసైడ్ చేస్తుంది. ఐతే రాజా సాబ్ సినిమా కన్నా ముందు లేటెస్ట్ సూపర్ హిట్ మూవీ మిరాయ్ లో నిధి ఒక స్పెషల్ సాంగ్ చేసింది. బ్యాడ్ లక్ ఏంటంటే సినిమా ఫ్లోకి అడ్డొస్తుందని దాన్ని ట్రిం చేసేశారు మేకర్స్. మిరాయ్ లో నిధి అగర్వాల్ సాంగ్ ఉంది అన్న లీక్ కూడా బయటకు రాలేదు. అలా థియేటర్ లో సర్ ప్రైజ్ చేద్దామని అనుకున్నారు. నిధి కూడా ఈ సాంగ్ తన ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని ఆశపడింది. కానీ సినిమాలో సాంగ్ మిస్ అయ్యిందని తెలిసి అప్సెట్ అయ్యింది. అంతేకాదు సినిమా సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడంతో అర్రెర్ ఒక సూపర్ హిట్ సినిమాలో తన సాంగ్ లేకుండా పోయిందే అని ఫీల్ అవుతుంది. డైరెక్టర్ కార్తీక్ ని నిధి సాంగ్ గురించి అడిగితే అది పార్ట్ 2 లో పెడతామని అంటున్నాడు. ఐతే మిరాయ్ 2 అంటే అది ఇప్పడప్పడే అయ్యే పని కాదు. తేజ సజ్జ మిరాయ్ తర్వాత జాంబి రెడ్డి 2 చేసాడట. అది కూడా పీపుల్ మీడియా నిర్మిస్తుంది. మరోపక్క కార్తీక్ మెగా 158 సినిమా చేస్తున్నాడు. అంటే ఆ సినిమాను బాబీ డైరెక్ట్ చేస్తుంటే కార్తీక్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నాడు. సో తేజ, కార్తీక్ ఇద్దరు తాము కమిటైన సినిమాలు పూర్తి చేసుకుని వచ్చాక మిరాయ్ 2 చేసే ఛాన్స్ ఉంటుంది. తప్పకుండా మిరాయ్ 2 వస్తే మరో లెవెల్ అనిపిస్తుంది. మరి అందులో అయినా నిధి సాంగ్ ఉంటుందా లేదా అసలకే ఎత్తేస్తారా అన్నది చూడాలి. సినిమాలో లేకపోయినా సాంగ్ ని యూట్యూబ్ లో రిలీజ్ చేయాలని నిధి అగర్వాల్ ఫ్యాన్స్ కోరుతున్నారు.



# ఓటీటీలో వణుకు పుట్టిస్తున్న హారర్ మూవీ!

థియేటర్స్ `లో పెద్దగా ఆడకపోయినా.. ఓటీటీలో సూపర్ హిట్ రెస్పాన్స్ తో దూసుకుపోతోంది. స్ట్రీమింగ్ కి వచ్చిన మూడు రోజుల్లోనే ఇండియాలోని టాప్ 10 ట్రెండింగ్ సినిమాల్లో 5 వ స్థానంలో నిలిచింది. మరి ప్రేక్షకులను ఇంతలా ఆకట్టుకుంటున్న ఈ సినిమా పేరు 'బకాసుర రెస్టారెంట్'. ప్రవీణ్, వైవా హర్ష, గరుడ రామ్, కృష్ణ భగవాన్, శ్రీకాంత్ అయ్యంగార్, షైనింగ్ ఫణి ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం గత నెల 8న థియేటర్స్ లో విడుదలైంది. కానీ, థియేటర్స్ లో ఈ చిత్రాన్ని పెద్దగా ఆదరించలేదు ప్రేక్షకులు. థియేటర్స్ లో మిస్సయినా ఓటీటీలో ఈ సినిమా మంచి ఆధరణ లభించింది. సెప్టెంబర్ 12 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో, సన్ నెక్స్ట్ ప్లాట్ ఫార్మ్స్ లలో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రానికి సూపర్ హిట్ రెస్పాన్స్ వస్తోంది. మూడు రోజుల్లోనే ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఓటీటీలోని టాప్ 10 ట్రెండింగ్ సినిమాల్లో 5వ స్థానంలో నిలిచింది. హారర్, కామెడీ సస్పెన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఎస్.జె. శివ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి నిర్మాతలుగా వ్యవహరించారు.

# నాటు వైద్యం పేరిట ప్రజలను మోసం చేయద్దు

**బోథ్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)** నాటు వైద్యం పేరిట ప్రజలను మో సం చేస్తే చర్యలు తప్పవని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కేసుకు సంబంధించి సోమవారం ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ మోకాళ్ల నొప్పులతో బాధపడుతుందన్నారు. తెలిసిన వారి మాటలు విని బోథ్ మండలంలో గొల్లాపూర్కు చెందిన చందర్ సింగ్ స్వామిని సంప్రదించినట్లు పేర్కొన్నారు. నాటు వైద్యం చేసి నయం చేస్తానని సదరు స్వామిజీ నమ్మబలికారన్నారు. నాటు వైద్యం పేరుతో ఇద్దరు మనుషుల సహాయంతో బాధిత మహిళను పట్టుకొని నడుములో తన్ని గాయపర్చారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బోథ్ పోలీస్ స్టేషన్‌లో 5గురిపై కేసు నమోదు చేసి బాబా చందర్ సింగ్ స్వామి ని అరెస్టు చేయడం జరిగిందని, రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ తెలిపారు. అదేవిధంగా ఈ ఘటనకు సహకరించిన పెందూరి మనోహర్, సోయం సతీష్ కుమార్‌లపై, మరో ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఘటన నందు బాధితురాని వద్ద నుండి 20,000 ఆన్లైన్ ద్వారా ఒక లక్ష 50 వేల రూపాయలను చేసిన పూజలలో పూజా సామగ్రి పేరుతో వసూలు చేసి మోసం చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు నాటు వైద్యాన్ని చేసే బాబాలను, మంత్రగాళ్లను నమ్మకుండా ప్రభుత్వం ద్వారా డిగ్రీ పొందినటువంటి వైద్యులను సంప్రదించాలని సూచించారు. నాటు వైద్యం ద్వారా వారి ఇబ్బందులు వ్యాధులు నయం కాకపోగా పెరిగే అవకాశాలు



ఉన్నాయని సూచించారు. నాటు వైద్యం పేరుతో ప్రజలను మోసం చేసే వారిని జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలతో చట ప్రకారం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ ఘటనలో మహిళను ఆసుపత్రి నందు చూపించగా దాదాపు 24 లక్షల రూపాయలను ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

- ప్రజలను మోసం చేస్తే చర్యలు తప్పవు
- మోకాలి, నడుము నొప్పికి చికిత్స చేసిన బాబా అరెస్టు, రిమాండ్..
- నాటు వైద్యం చేసే బాబాలను, మంత్ర గాళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు
- బోథ్ పోలీస్ స్టేషన్‌లో 5గురిపై కేసు..
- ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి





## ఆర్టీసీ బస్సులో మంటలు

### తృటిలో తప్పిన పెను ప్రమాదం

### డ్రైవర్ అప్రమత్తంతో ప్రయాణికులు అంతా క్షేమం

**ఇచ్చోడ, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణికులను బస్సు నుండి దింపివేయడంతో పెను ప్రమాదమే తప్పింది. సోమవారం ఆదిలాబాద్ నుండి 40 మంది ప్రయాణికులతో నిర్మల్ వెళ్తున్న బస్సు ఇచ్చోడ మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల వద్ద బస్సులో నుండి ఒక్కసారిగా పొగతో పాటు మంటలు చెలరేగాయి. అటు వైపుగా వెళుతున్న మినరల్ వాటర్ ఆటోను ఆపి నీటితో మంటలు అదుపు చేయడానికి కొందరు ప్రయత్నించిన మంటలు అదుపులోకి రాకపోవడంతో ఫైర్ స్టేషన్ సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి హుటాహుటిగా చేరుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

## కుక్కల దాడిలో ఐదు మూగజీవాల మృత్యువాత



**బోథ్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
సోనాల మండలంలోని చింతల బోరి గ్రామంలో కుక్కల దాడిలో ఐదు పశువులు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని శునకాలు పశువులను కరవడంతో మూడు గోవులు, ఒక లేగ దూడ, ఒక గేదె చనిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా కుక్కలు కరువడంతో రేబిస్ సోకి మరో రెండు ఆవులు చావు బతుకుల మధ్య ఉన్నాయని తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి గ్రామ ప్రజలను, పశువులను కాపాడాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆలయంలో చోరీకి పాల్పడిన దొంగ అరెస్టు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కొలాంగూ డలో ఆలయంలో వెండి ఆభరణాలు దొంగిలిం చిన టేకం రాజును సోమవారం అరెస్టు చేసి రి మాండ్కు తరలించినట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలి పారు. ఆలయంలో చోరీ జరిగినట్లు గ్రామానికి చెందిన కొడప దినేష్ ఆదివారం ఫిర్యాదు చేసి నట్లు ఆయన పేర్కొన్నారు. విచారణ చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించ గా చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యవసాయ కూలీ మృతి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలంలోని పెర్కపల్లి గ్రామానికి చెందిన కర్రెశంకరయ్య (50) అనే వ్యవసాయ కూలీ సోమవారం మధ్యాహ్నం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు. నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం లో భాగంగా తలుపు బిగిస్తుండగా చేతికి విద్యుత్ వైర్ తగిలి పట్టేసింది. గ్రామస్తులు కర్రతో కొట్టిన ఫలితం లేకుండా పోయింది. కింద పడిపోయిన శంకర్‌ను హుటాహుటిన బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శంకర్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు శంకర్‌కు భార్య, కూతురు ఉన్నారు.



## రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి

**మంచిర్యాల, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన సంఘ టన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై మజారొద్దీన్ తెలిపిన వివరాల మేరకు తిలక్‌నగర్‌కు చెందిన ఆకుల ఈశ్వర్ ప్రసాద్ (17) ఈ నెల 13న బిర్యానీ తినేందుకు అతని బాబాయ్ కుమారుడైన రఘువీర్‌తో కలిసి బైక్‌పై మంచిర్యాలకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో సూర్యనగర్ రోడ్డునంబర్ 5 వద్దకు రాగానే మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌కు చెందిన శ్రీకాంత్ బైక్‌పై వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఈశ్వర్ ప్రసాద్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. ఈనెల 14న హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈశ్వర్ ప్రసాద్ తల్లిదండ్రులు చిన్నతనంలోనే మృతి చెందడంతో బాబాయ్ శివకృష్ణ వద్ద ఉంటున్నాడు. శివకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ప్రమాదపుటంచున కల్వర్టు

**భీమిని, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
ఖర్జీ భీంపూర్‌లో కల్వర్టు చిత్తడిగా మారింది. చిన్నపాటి వర్షానికే బురద తయారై, వాహనాలకు ఇబ్బందిగా మారింది. దీంతో అధికారులు స్పందించి పైపులు వేసి, పైనుంచి మట్టి నింపారు. నాసిరకం పనులు చేయడంతో చిన్నపాటి వర్షానికే బురద తయారై, వాహనాలు దిగబడిపోతున్నాయి. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి కల్వర్టుకు ఇరువైపులా మట్టితో నింపిన బస్తాలు కూలిపోయాయి. సోమవారం ఉదయం పాఠశాల బస్సు ఆ బురదలో దిగబడి పోయింది. ట్రాక్టర్ సాయంతో గ్రామస్తులు బయటకు తీశారు.





## ఎస్సారెస్పీలోకి కొట్టుకొచ్చిన శవం

**దిలావర్‌పూర్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
దిలావర్‌పూర్ మండలంలోని ఎస్సారెస్పీ నీటిలో సాం గ్వి గ్రామ శివారంలోకి మహారాష్ట్ర కు చెందిన వ్యక్తి శవం కొట్టుక వచ్చి నీటిలో తేలియాడుతూ కనిపిం చింది. అటుగా వెళ్లిన మత్స్యకారులు గమనించి పోలీ సులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు శవాన్ని బయటకు తీసి పరిశీలించగా అతని జేబులో ఆధార్ కార్డు లభించింది. అందులో వివరాలు ప్రకారం పేరు భగవాన్ లాల్ ఏమేవర్ నివాసం పిప్పిల్ గావ్, కొండాలవాడి మండలం బిలోలి తాలూకా గా వివరాలు ఉన్నాయి. మృతుడు ఎరుపు రంగు చొక్కా ధరించి ఉన్నాడని, కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
మండలంలోని హన్మంతుపల్లి గ్రామానికి చెందిన జెడ కిష్టయ్య (36) అనే వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై గోపతి సురేష్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు వ్యవసాయ భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసేవాడు. తను పంటల కోసం మందులను కొనుగోలు చేసాడు. మందులు కొనుగోలు పంటకు అవసరం ఉన్న దానికంటే ఎక్కువగా ఎందుకు తెచ్చావని తన రెండవ భార్య లక్ష్మి అడగగా అప్పటికే మద్యం సేవించి ఉన్న మృతునికి రెండవ భార్యతో మాటామాట పెరిగి గొడవ పడ్డారన్నారు. భార్య లక్ష్మి వేరే వాళ్ళ ఇంటికి వెళ్ళి సోమవారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చే సరికి వాంతులు చేసుకోవడం గమనించి అడగగా పంటకు కొట్టే పురుగుల మందు రాత్రి తాగానని చెప్పగా లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యుల సూచన మేరకు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. మృతుని అన్న జెడ లచ్చన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## రైతు ఆత్మహత్యాయత్నం

**తాంసి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం వడ్డాడి గ్రామంలో రాజు అనే రైతు సోమవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించగా, రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియాల్సి ఉంది.





## 'కడెం'కు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

**కడెం, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
కడెం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. సోమవారం 4,680 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో, ఇరిగేషన్ అధికారులు ఒక వరద గేటు ఎత్తి 3,962 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు నీటిమట్టం 700 అడుగులుకాగా, ప్రస్తుతం 698.250 అడుగులు ఉంది

## స్వర్ణ ప్రాజెక్టు గేటు ఎత్తివేత



**సారంగాపూర్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
ఎగువ మహారాష్ట్రతోపాటు మండలంలో కురిసిన భారీ వర్షానికి స్వర్ణ ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో వరదనీరు చేరుతోంది. ప్రాజెక్టులోకి 1,600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో2,805 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతూ 1,182.9 వద్ద నీటిమట్ట స్థిరంగా ఉంచారు.

## బాసర వద్ద మళ్లీ పెరిగిన గోదావరి

**ముథోల్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
గోదావరి నీటిమట్టం మళ్లీ పెరిగింది. ఎగువ మహారాష్ట్రలో కురిసిన వర్షాలకు బాబ్లీ ప్రాజెక్టు నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద వస్తోంది. బాసర వద్ద నది నిండుగా ప్రవహిస్తోంది. పుష్కర ఘాట్ల వద్ద గంగామాత విగ్రహంతోపాటు శివలింగాలను తాకుతూ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది.



# స్వస్థ నారిశక్తి పరివార్‌ను విజయవంతం చేయాలి

**నిర్మల్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వస్త్ నారి స్వశక్తి పరివార్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ కార్యక్రమం పై మాట్లాడారు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మహిళలకు రక్తహీన త, బిపి, థైరాయిడ్, టిబి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నిపుణ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యమని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరగనున్న పోషణ్ మా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రత్యేక పోషకాహార కార్యక్రమాలు నిర్వహించి ఎనీమియా ముక్త నిర్మల్ సాధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు విధా నాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ వందశాతం హాజరు కావాలన్నదే తమ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకుముందు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జెడ్పీ సీఈవో పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ డీపీఆర్‌వో తిరుమల బదిలీ

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ డీపీఆర్‌వోగా పనిచేస్తున్న బి.తిరుమల బదిలీ అయ్యారు. ఆమెను కామారెడ్డి డీపీఆర్‌వోగా డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తున్నట్లు రాష్ట్ర సమాచారం ప్రజాసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సీహెచ్. ప్రియాంక ఉత్తర్వులు జారీ చేశారు. హనుమకొండలో అడిషనల్ పీఆర్‌వోగా పని చేస్తున్న వి.శ్రీనివాస్‌ను ఆదిలాబాద్ డీపీఆర్‌వోగా డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా డీపీఆర్‌వో తిరుమల ఆదిలాబాద్ జిల్లాకు వచ్చారు.

## నేటి చరిత్రకు ఆనవాళ్లు.. ఆయన కట్టడాలు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆలోచన విధానం నేటి చరిత్రకు ఆనవాళ్లుగా ఆయన కట్టిన కట్టడాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ తరంగిణిలో ఇంజినీరింగ్ డేను నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి మాజీ మంత్రి జోగు రామన్న, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపు రావ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రంగినేని



మనీషాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్ ఇంజినీర్ అండ్ ఎల్డీపీ ఎం. రాజు, సీనియర్ ఇంజనీర్లు టి.రాజేశ్వర్, అసోసియేషన్ అధ్యక్షుడు అన్నదానం జగదీష్, ఎస్.ప్రకాశరావు, సంతోష్ కుమార్, రాథోడ్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రబ్బు, కోశాధికారి సుభాష్, రాజ్‌కుమార్, విక్రం, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగాలు ఇప్పిస్తానని

## మోసగించిన వ్యక్తిపై కేసు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
రిమ్స్ ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డు, స్వీపర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోస గించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన సంగ రాజుయాదవ్‌కు భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటికి చెందిన జలిగిరి మల్లేశ్ పరిచయం అయ్యాడు. రిమ్స్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఎవరైన ఉంటే చెప్పాలని అనడంతో విషయాన్ని సంగ రాజు యాదవ్ తనకు తెలిసిన పలువురికి చెప్పాడు. 2021 ఆగస్టులో బొడగం నరేష్ నుంచి రూ.60 వేలు, జూకంటి శివ నుంచి రూ.40వేలు, బోంపల్లి లక్ష్మి నుంచి రూ.15 వేలు, బోంపల్లి స్వామి నుంచి రూ.20వేలు, సింగారపు లక్ష్మి నుంచి రూ.15 వేలు, నరేష్ నుంచి రూ.20 వేలు మొత్తం రూ.1.70 లక్షలు తీసుకుని మల్లేశ్కు ఇచ్చాడు. ఇప్పటివరకు ఉద్యోగాలు ఇప్పించక పోగా డబ్బులు సైతం తిరిగి ఇవ్వడం లేదని, ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. సోమ వారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

## మురికి కాలువలో పసికందు మృతదేహం

**భీమారం, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో సోమవారం ప్రజలు మురికి కాలువలో సుమారు ఐదు నెలల పసికందు మృతదేహాన్ని గుర్తించారు. నెలలు నిండని శిశువును కాలువలో పడేసిన తీరుపై ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పసికందు మృతదేహం ఎక్కడి నుంచి వచ్చిందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య..!



**కుభీర్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పార్డి (బీ) గ్రామానికి చెందిన వడ్డం బాబు పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మృతుడు ప్రతిరోజూ మద్యం తాగి వచ్చి భార్యతో డబ్బుల విషయంలో గొడవ పడేవాడు. శనివారం కూడా మద్యం తాగి ఇంటికి వచ్చి, డబ్బు లు అడిగాడు. భార్య ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగే శాడు. కుటుంబ సభ్యులు గమనించి తొలుత బైంసాలోని ప్రైవేట్ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# కరివేపాకు తింటే ఎంతో ఆరోగ్యం



కరివేపాకు, సుగంధభరితమైన ఆకుకూర, భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది ఆహారానికి రుచిని ఇవ్వడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను

**» జుట్టు రాలడానికి ఇది అద్భుత నివారణ**

కూడా కలిగి ఉంది. కరివేపాకులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కరివేపాకు నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి..

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది :**
ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకులో జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించే గుణాలు ఉన్నాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, వికారం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని నివారించడానికి , ప్రేగు కదలికలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

**శరీరాన్ని డీటాక్సిఫై చేస్తుంది :**
కరివేపాకు నీరు సహజమైన డీటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది , రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి. శరీరాన్ని డీటాక్సిఫై చేయడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది :**
కరివేపాకు నీరు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో జుట్టు పెరుగుదలకు అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. కరివేపాకు నీరు తెల్ల జుట్టును నివారించడానికి కూడా సహాయపడుతుంది.





# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

**మందమర్రి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని కార్పొరేట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్, కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ ఏ మనోహర్ అన్నారు. ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనపై టార్గెట్ కమిటీ సభ్యులతో కలిసి సోమవారం ఆయన ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏరియాలో ప్రతి సంవత్సరం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరుగుతుందని, 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని ఏరియాలో అధిగమించాలని సూచించారు. ఏరియా లోని వివిధ గనుల్లో సాదించాల్సిన బొగ్గు ఉత్పత్తి, ఓబి తొలగింపు లక్ష్యాలను కార్పొరేట్ టార్గెట్ కమిటీ నిర్ణయిస్తుందని కమిటీ నిర్ణయం మేరకు ఏరియా అధికారులు ఉద్యోగులు సమిష్టిగా కృషి చేసి లక్ష్యాలను అధిగమించాలన్నారు. అనంతరం 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను, నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాదించేందుకు అవసరమ య్యే యంత్రాలు, పని స్థలాలు, కావలసిన పరికరాలు కమిటీ సభ్యులు కుణ్ణంగా చర్చించారు. అంతే కాకుండా బొగ్గు ఉత్పత్తికి అవసరమైన భూసేకరణ, దాని కోసం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం మొదలగు అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అనంతరం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఏరియా లోని భూగర్భ, ఉపరితల గనులలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తాయని ఆయన స్పష్టం చేశారు.



## జిల్లా ఆసుపత్రిలో మీడియాపై
# ఆంక్షలు తొలగించాలి
### ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీనివాస్
### జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఆస్పత్రిలో మీడియాపై ఆంక్షలు తొలగించాలని ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వైద్యులు సరిగ్గా విధులు నిర్వహించడం లేదని విషయం తెలుసుకుని అక్కడికి వెళ్లిన మీడియా ప్రతినిధులను అనుమతించకపోవడం, సూచిక బోర్డులపై అనుమతి లేదని నోటీసులు అంటించడంపై ప్రెస్‌క్లబ్ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఆసుపత్రి పూర్తిగా రిఫరల్ ఆసుపత్రిగా తయారైందని అన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించాల్సిన వైద్యులు సరిగ్గా విధులు నిర్వహించడం లేదన్నారు. బాధితుల ద్వారా విషయం తెలుసుకున్న జర్నలిస్టులు అక్కడికి వెళ్ళగా వారిని ఫొటోలు తీయకుండా నివారించడంతో పాటు, నిషేధం నోటీసు అంటించడం దారుణమని, మీడియాపై పెట్టిన ఆంక్షలు తొలగించి బాధితుల సమస్యలు వెలికి తీసేలా తమకు స్వేచ్ఛ ఇవ్వాలన్నారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి మీడియా ప్రతినిధులను ఇబ్బంది పెట్టకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సురేష్, శ్రీనివాస్, కోశాధికారి శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజ్ కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ రవి, సలహాదారుడు శంకర్, ఉపాధ్యక్షుడు సతీష్, అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్, సభ్యులు రమేష్, తారు, సోలంకి రమేష్, పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
అంగన్వాడీల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో అండగా ఉంటానని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. సోమవారం అంగన్వాడి టీచర్స్ అండ్ హె ల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సమస్యలను వివరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అంగన్వాడీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముంజం ఆనంద్,అంగన్వాడీలు అనిత, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీ మేరకు పింఛన్లు ఇవ్వాలి



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ రూ. 6,000 లకు పెంచాలని ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా ఇంచార్జీ సందే కార్తీక్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ ఆదేశాల మేరకు నిరసనలు వ్యక్తం చేస్తునట్లు తెలిపారు. ఇందులో భాగంగానే విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మావల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ... వృద్ధులు, వితంతు వులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత, బీడీ కార్మికుల పెన్షన్ రూ. 4,000లకు కండరాల క్షీణత కలిగిన వారికి రూ.15,000 లకు పెన్షన్ పెంచాలన్నారు. పెన్షన్ పెంచడంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. తక్షణమే పింఛన్ పెంచకపోతే రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.



# మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
మల్టీపర్పస్ విధానంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఉరితాడు బిగించిందని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన సీఐటీయూ అనుబంధం గ్రామ పంచాతయతీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా 4వ మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ... జిల్లాలో గ్రామ పంచాయతీ కార్మికులు సుమారుగా 800 మంది కార్మికులు పని చేస్తున్నారని, వారి సమస్యలపైన మహాసభల్లో చర్చించడం జరిగిందన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, జీవో నంబర్ 51 సవరించాలన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెలా 1వ తేదీన కార్మికుల ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి, కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కారించే దిశగా మహాసభల్లో తీర్మానం చేయడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దర్శనాల మల్లేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఇంద్రాజ్, బొజ్జ ఆశన్న, జిల్లా కోశాధికారి రవి ఉపాధ్యక్షులుగా ఆత్రం సోనేరావు, కిరణ్, అశోక్, సహాయ కార్యదర్శిలుగా అర్కా. వెంకట్రావు, వాగరావ్, తారూరి, గంగన్న జిల్లా కమిటీ సభ్యులుగా సుందర్ అంజయ్య సంతోష్ సాగర్ నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఆశన్న, కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు, చిన్నన్న స్వామి, సహాయ కార్యదర్శి నవీన్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వాగుదాటి.. వైద్యం అందించి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పిప్పలరి సబ్ సెంటర్ పరిధిలోని బుర్కిమారుమూల కొలాం గిరిజన గ్రామంలో సోమవారం అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది కాలినడకన వాగు దాటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు మార్గం లేకపోవడంతో వాగు దాటారు. పలువురికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి సర్ఫరాజ్, సిబ్బంది మోతి, ప్రేమ్ సింగ్, తానుబాయి పాల్గొన్నారు.



# బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన బెల్లంపల్లి టేకుల బస్తీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారుకూరి సదానందం తెలిపారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ మేరకు రెండొవసారి క్లబ్ అధ్యక్షులుగా కారుకూరి సదానందంను క్లబ్ సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా సీనియర్ రిపోర్టర్ సజ్జు షఫీ, ప్రధాన కార్యదర్శులుగా షేక్ సుభాన్ పాషా, మనోజ్ పాండే, ఉపాధ్యక్షులుగా ఇరుకుల రమేష్, దండబోయిన భాస్కర్, కోశాధికారిగా కత్తుల నవీన్ అదేవిధంగా సహాయ కార్యదర్శులుగా శ్రావణ్ కుమార్, కటుకూరి సాగర్, ప్రచార కార్యదర్శిగా జన్నం పవన్ కుమార్, కార్యవర్గ సభ్యులు భాస్కర్, రమేష్, రాకేష్ పాండే లు మరోసారి కొనసాగుతారని తెలిపారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధి, పాత్రికేయుల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.





# ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి

- ప్రజావాణి అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలి
- అర్జీదారుల పట్ల మర్యాద వ్యవహరించాలి
- కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో లోకేశ్వర్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్ నగర్ మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన చాపిడి మీరాబాయి తనకు జారీ చేసిన పెన్షన్ పుస్తకంలో ఆధార్ నంబర్ సరి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం దస్నాపూ ర్ గ్రామానికి చెందిన హెవీరే లక్ష్మి బాయ్ తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరు తూ అర్జీ సమర్పించారు. బెజ్జూర్ మండలం సనుగుపల్లి చెందిన దేవి కమల తన భర్త చనిపోయాడని, తనకు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండల కేంద్రానికి చెందిన కనక లక్ష్మి తాము ఉపాధి పనులు చేశామని, సంబంధించిన కూలి డబ్బులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండల కేంద్రానికి చెందిన సునీతా చౌదరి ఎస్.సి. వసతి గృహంలో వంటమనిషిగా పనిచేశానని, తనను ఉద్యోగంలోని తొలగించారని, తిరిగి తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. గడచరోలికి చెందిన పిడుగు సత్తయ్య తన తండ్రి గారి పేరున గల భూమిని తన పేరిట మార్చాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తక్కల్లపల్లి గ్రామానికి చెందిన బంక పోషం తన పట్టా పాసుపుస్తకం పోయిందని కొత్త పాసుపుస్తకం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూర్ మండలం సలుగుపల్లి గ్రామానికి చెందిన కమలాబాయి తన భర్త అనారోగ్యంతో మృతి చెందాడని, జీవనోపాధికై ఏదైనా ఆశ్రమంలో పొరుగు సేవ పద్ధతిలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## పెన్షన్ల కోసం వృద్ధుల నిరసన

**జన్నారం, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
పెంచిన పెన్షన్లను వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ జన్నారం మండలంలోని దివ్యాంగులు, వృద్ధులు, బీడీ కార్మికులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండుకూరి ప్రభుదాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు విడుదల చేయకపోవడం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. అనంతరం మండల తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో విహెచ్పిఎస్ నియోజకవర్గ నాయకురాలు సుగుణ నాయకులు ప్రశాంత్, రాజు జంగం రవి వేయిగండ్ల సుధాకర్ నారపాక రాజు మామిడిపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## షెడ్ మంజూరు చేయాలని వినతి



**సిర్పూర్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండలంలోని దోబె గ్రామంలో గోండుల ఆరాధ్య దైవం పెర్సపెన్ దేవతలకు వర్షాకాలం, ఎండ కాలంలో నీడ లేకపోవడంతో షెడ్ మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావ్, పెర్సపెన్ కటోడల్, మంగం రాము, పెన్‌పట్లల్ మంగం తుకారాం, మంగం మారుతీ, మంగం ఈశ్వర్, సోయం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ డబ్బుల పెంచి ఇవ్వండి

**కుభీర్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన పించన్ డబ్బుల పెంపు హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ.. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శివరాజ్‌కు వీహెచ్‌పీఎస్ (వికలాంగ హక్కుల పోరాటసమితి) ఆధ్వర్యంలో సోమవారం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నందకుమార్ మాదిగ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగులకు రూ. 6 వేలు, మిగతా పించన్ దారులకు రూ. 4 వేలు పెంచి అందజేస్తామని ఇచ్చిన హామీ మర్చిపోయారా సీఎం గారూ..? అంటూ నిలదీశారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి, ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టుమిట్టాడుతోందని పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ పించన్ దారులకు పించన్ డబ్బులను పెంచి



అందజేయాలని, లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాబు, విట్టల్ పాల్గొన్నారు.



## శిథిల భవనంలో భయం.. భయంగా

**నార్నూర్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం ఎంపల్లి గ్రామపంచాయతీ గోండు గూడ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది. దీంతో పాఠశాల భవనం ఎప్పుడు కూలి పడుతుందోనని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. భవనం పునాది భాగం నుంచి శిథిలావస్థకు చేరిం దంటున్నారు. ఈ పాఠశాలలో 20 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇప్పటికైనా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించి ఎలాంటి సంఘటనలు జరగకముందే పాఠశాల భవనానికి మరమ్మతులు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కోరుతున్నారు.

## 17న ప్రజాపాలన దినోత్సవం

**నిర్మల్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**



ఈనెల 17న నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఉదయం 10 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణతో వేడుకలు ప్రారంభమవుతాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు పిలుపునిచ్చారు.

## 'ఓపెన్' ప్రవేశ గడువు పెంపు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశ గడువు పొడిగించినట్లు డీఈవో ఖుష్బూ గుప్తా, ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ అశోక్ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 వరకు ఎలాంటి అపరాద రుసుము లేకుండా ఫీజు చెల్లించవచ్చని, నిర్ణీత అపరాద రుసుముతో 20 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాల కోసం అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

# వ్యర్థాలు తీయక.. దుర్వాసన వీడక

- కంపుకొడుతున్న కాలనీలు.. రహదారులు
- నీరుగారుతున్న ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యం
- రహదారులను ముంచెత్తుతున్న చెత్తాచెదారం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
ద్వితీయ శ్రేణి మున్సిపాలిటీగా పేరొందిన బెల్లంపల్లి బల్దియాలో చెత్త తొలగింపుపై అంతులేని నిర్లక్ష్యం కనిపిస్తోంది. బల్దియాలో 34 వార్డులుండగా కొన్ని వార్డుల్లో మాత్రమే పేరుకుపోయిన చెత్త నిలువలను తొలగిస్తున్నారనే అపవాదును మూటగట్టుకుంటోంది. కొన్ని మున్సిపల్ వార్డులలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా మారినప్పటికీ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఇక కార్మిక వాడలలో అస్సలు పట్టించుకోకపోతుండడంతో ఇళ్ల మధ్యనే చెత్తాచెదారం కుప్పలుగా పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని రామా టాకీస్ ప్రాంతంలో చెత్త పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వ్యాప్తి చెందుతుండడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో కిరాణం వ్యాపారాలు కొనసాగుతుండడంతో నిత్యం చెత్త నిల్వలు పేరుకు పోతున్నాయని, మునిసిపల్ సిబ్బంది రోజుల తరబడి తొలగించకుండా నిర్లక్ష్యం వహిస్తుండడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్లంపల్లి వన్



టౌన్ పోలీస్ స్టేషన్ క్వార్టర్ల మధ్య చెత్తాచెదారం పేరుకుపోయి పందులు స్వైర విహారం చేస్తున్నప్పటికీ పట్టించుకునే వారే లేకుండా పోతున్నారు. ప్రతి వార్డుకు చెత్తను తొలగించేందుకు వాహనంతో పాటు సిబ్బందిని కేటాయిస్తున్నా పరిస్థితిలో మాత్రం ఎటువంటి మార్పు రావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్లంపల్లి బల్దియాలో పలు వార్డుల్లో చెత్త తొలగింపు పై అధికారులు నిర్లక్ష్యం వీడాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తుంది.

## ఎయిర్ పోర్టులను తలపించేలా
# రైల్వేస్టేషన్ల అభివృద్ధి చేస్తాం

- రైల్వేల అభివృద్ధికి రూ.80వేల కోట్లు
- పదేళ్లలో తెలంగాణకు రూ.42వేల కోట్లు ఇచ్చాం
- మంచిర్యాలలో 26 కోట్లతో అమృత్ భారత్ పనులు
- కేసీఆర్ వైఖరితో పదేళ్లపాటు విద్యార్థుల తిప్పలు
- రాష్ట్ర బడ్జెట్ నుంచి కాంగ్రెస్ చెల్లించలేదా..?
- ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో పేదలకు వైద్యం అందడంలేదు
- ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో 2026 నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మిలిస్తాం
- మంచిర్యాలలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**మంచిర్యాల, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి ఇప్పటి వరకు రూ. 42 వేల కోట్లు ఖర్చు చేశామని, రాబోయే పదేళ్లలో రూ. 80వేల కోట్లతో పనులు చేపట్టబోతున్నామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నాగ్‌పూర్-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు మంచిర్యాలలో హాల్టింగ్ ఇచ్చిన సందర్భంగా సోమవా రం రైల్వే స్టేషన్‌కు వచ్చిన రైలును పచ్చజెండా ఊపి ప్రారంభించా రు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీ డియాతో మా ట్లాడుతూ మోదీ పాలనలో రైల్వే వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఐదు వందే భారత్ రైళ్లునడుస్తున్నాయని, త్వరలో మరో రెండు రైళ్లు రాబోతున్నాయన్నారు. మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలేక ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రూ. 3.5 కోట్ల వ్యయంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇయ్యని కారణంగా లక్షలాది మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కేసీఆర్‌కు, కాంగ్రెస్‌కు తేడా ఏముందని, ఆనాడు చెక్కులిచ్చి బౌన్స్ చేసి ప్రజలను పిచ్చోళ్లను చేస్తే, ప్రస్థుతం కాంగ్రెస్ టోకెన్లు ఇస్తూ మోసం చేస్తోందే తప్ప పైసలియ్యడం లేదన్నారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్‌సిటీ, మిస్ వరల్డ్ పోటీలకు వేల కోట్లు ఖర్చు పెడతారు....పేద విద్యార్థుల రీయింబర్స్‌మెంట్ కోసం రూ. 8వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టలేరా...? అంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్ష ణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నక్సలైట్లను ఎన్‌కౌంటర్ చేయడంపైనా కేంద్ర మంత్రి తీవ్ర స్థాయిలో స్పందించారు. దేశాన్ని రక్షించే ఆర్మీ, చట్టాన్ని కాపాడే పోలీసుల చేతుల్లోనే తుపాకీ ఉండా లని, అలా కాకుండా ఎవరి చేతిలో తుపాకీ ఉన్నా సంఘ విద్రోహ శక్తిగానే భావిస్తామన్నారు. అందుకే తుపాకీ విడిచి లొంగిపోవాలని కోరుతున్నామన్నారు. నరేం ద్రమోదీ ఆధ్వర్యంలో, అమిత్‌షా నాయకత్వంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల మ్యేనన్నారు. సరైన ప్రణాళిక లేకపోవడం, యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నా చర్యలులేకపోవడంవల్లే ఈ దుస్థితి తలెత్తింద న్నారు. రాష్ట్రంలో పేదోడు బతికే పరిస్థితి లేదని, రోగమొస్తే పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని బండి సంజయ్ అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం తమదేనని జబ్బలు చర్చుకున్న కాంగ్రెసోళ్లు బకాయిలు ఇవ్వకపోవడంతో రోగులను ప్రైవేటు ఆస్పత్రులకు రానియ్యడం లేదన్నారు. పోనీ సర్కారు దవాఖానాకు పోదామంటే సూది, మందుబిల్లలు లేవన్నారు.

**రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి...**
రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేసేందుకు కృషి చే స్తామని బండి సంజయ్ కుమార్ అన్నారు. అనంతరం రైల్వేస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం చేస్తున్న అభివృద్ధిపై పలు పార్టీలు విమర్శలు చేయడం హాస్యాస్పదమని, దేశంలో అవినీతి, అక్రమాలు లేకుండా నవశకానికి నాంది పలుకుతూ దేశంలో అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తుంది నరేంద్ర మోదీ ప్రభుత్వ మేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, రైల్వే డీఆర్‌ఎం గోపాలకృష్ణన్, డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, బీజేపీ రామగుండం ఇన్‌చార్జీ కందుల సంధ్యారాణి, పోచం, కేవీ ప్రతాప్, మంచిర్యాల రైల్వేస్టేషన్ మేనేజర్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

**కేరళ ఎక్స్‌ప్రెస్‌కు హాల్టింగ్ ఇప్పించాలి : మంత్రి వివేక్**
శబరిమల భక్తుల కోసం మంచిర్యాలలో కేరళ ఎక్స్ ప్రెస్ రైలుకు హాల్టింగ్ ఇప్పించాలని రాష్ట్ర గనులశాఖ మంత్రి గడ్డం వివేకానంద కేంద్ర మంత్రి బండి సంజ య్‌కు విజ్ఞప్తి చేశారు. వివేకానంద మాట్లాడుతూ రామగుండం, క్యాతనపల్లిలో రెండు ఓవర్ బ్రిడ్జిలు మం జూరు చేయించినట్లు తెలిపారు. తాను ఎంపీగా ఉన్న ప్పుడు సికింద్రాబాద్-బెల్లంపల్లి మధ్య ఇంటర్‌సిటీ ఎక్స్ ప్రెస్‌ను ప్రారంభించానన్నారు. రామగుండం ఫర్టిలైజ ర్స్‌ను రూ. 10వేల కోట్లతో తామే రీఓపెన్ చేయించి నట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్‌లతో కలిసి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు కార్యక్రమానికి వచ్చిన కేంద్ర మంత్రి, మంత్రి, ఎంపీ లకు కలెక్టర్ కుమార్ దీపక్ పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.



**రెండేళ్లుగా ప్రయత్నం.... ఎంపీ వంశీకృష్ణ...**
మంచిర్యాలలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు హాల్టింగ్ ఇప్పించేందుకు తాను రెండేళ్లుగా ప్రయత్నిస్తున్నానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఎట్టకేలకు తన ప్రయత్నం ఫలించిందని, వందే భారత్ హాల్టింగ్ కల్పించినందుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ధన్య వావాలు తెలిపారు. కొత్త రైళ్ల మంజూరు కోసం తన తాత కాకా వెంకటస్వామి, తండ్రి వివేక్ చేసిన కృషిని తాను కొనసాగిస్తున్నానన్నారు.









విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## ఎమ్మెల్యే సారూ.. బ్రిడ్జి మంజూరు చేయించండి



**ఖానాపూర్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ నియోజకవర్గంలోని పెంబి మండలం గిరిజన గ్రామాలకు వెళ్లే దారిపై దొంతి వాగుపై బ్రిడ్జి నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఇంతవరకు బ్రిడ్జి మంజూరు కాలేదని గిరిజన గ్రామాల ప్రజలు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దృష్టికి తీసుకువచ్చారు. సోమవారం పెంబి పర్యటనకు వెళ్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను వివిధ గ్రామాల చిన్న గిరిజనులు బ్రిడ్జి లేకపోవడం వల్ల పడుతున్న కష్టాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఎన్నికలకు ముందు బ్రిడ్జి ఏడాది లోపల పూర్తి చేస్తామని చెప్పిన ఇంతవరకు బ్రిడ్జి పూర్తి కాకపోవడంతో వర్షాకాలంలో 8 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు.

**పేదలకు అండగా ఇందిరమ్మ సర్కార్...**
ప్రజల కోసమే ఏర్పడ్డ ప్రజాపాలన ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ అనేక అభివృద్ధి కార్య క్రమాలను చేపడుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఖానా పూర్ పట్టణంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మం జూరు పత్రాలను అందించారు అనంత రం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఎంజెపి గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించ కపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

### ప్రారంభమైన ఉమ్మడి జిల్లా
## సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో సోమవారం ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు రఘుపతి, కార్యదర్శి రాష్ట్రపాల్ హాజరై మాట్లాడుతూ.. ప్రో కబడ్డీ తరహా సింథటిక్ మ్యాట్లపై పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన జిల్లా బాల బాలికల జట్లు ఈ నెల 23, 24 తేదీల్లో నిజామాబాద్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ సంఘం కార్యదర్శి సాయికుమార్, పీడీలు నాందేవ్, రవీందర్, రాము, విఠల్ రెడ్డి పాల్గొన్నారు.

